తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 345 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం మార్చి 24, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




■ఎంఎస్ఎంఈ పాలసీ 2024తో పారిశ్రామికవేత్తలకు రాయితీలు ■దావోస్ పర్యటనతో 14,900 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు ■ఈ ఏడాది పరిశ్రమల శాఖకు 3,527 కోట్ల నిధులు ■ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు

# పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా తెలంగాణ

**హైదరాబాద్,మార్చి 23(తెలుగు వెలుగు):** రాష్ట్రం పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా మారుతోంది. 2050 నాటికి తెలంగాణ రాష్ట్రం అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే లక్ష్యంతో మెగా మాస్టర్ ప్లాన్-2050 పాలసీని ప్రభుత్వం రూపొందించింది. హైదరాబాద్ ఒక్క చోటే పారిశ్రామిక ప్రగతి కేంద్రీకృతం కాకుండా,పారిశ్రామిక వికేంద్రీకరణ జరిపి తెలంగాణలోని అన్ని ప్రాంతాలు, హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చెందాలన్నది ఈ పాలసీ ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను ఐటీ, ఫార్మా, హెల్త్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, గార్మెంట్స్, మెటల్ వేర్, చేనేత, ఆభరణాల తయారీ మొదలైన క్లస్టర్లను ఏర్పాటు చేసి, పరిశ్రమలనుఅభివృద్ధి పరచడానికి కావలసిన అన్ని చర్యలు చేపడతున్నారు. అంతేకాకుండా హైదరాబాద్, వరంగల్ పారిశ్రామిక కారిడార్ ను ఎన్‌హెచ్ 163 కి ఇరువైపుల ఏర్పాటు చేయనున్నారు.ఈ ఏడాది జనవరిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్‌లో జరిగిన వార్షిక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐ.టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని, ప్రపంచ పారిశ్రామికవేత్తలను కలిసి వారిని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించారు. దీంతో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, డిఫెన్స్ , డాటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి కీలక రంగాల్లో ఉన్న 16 ప్రపంచ అగ్రగామి కంపెనీలతో సుమారు ఒక లక్ష డెబ్బై ఎనిమిది వేల కోట్ల రూపాయలు (1.78 లక్షల కోట్లు) పెట్టుబడుల

వివరాలు 2లో

# ఎన్నికలకు ముందు రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్లు రద్దు అంటూ దుష్ప్రచారం

● ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయమంటూ గగ్గోలు

● కేంద్రంపై ఈ తరహా దుష్ప్రచారం దుర్మార్గమన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి 23(తెలుగు వెలుగు):**గడచిన పార్లమెంటు ఎన్నికలకు ముందు బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని, రిజర్వేషన్లను రద్దు చేస్తాదంటూ పెద్ద ఎత్తున మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్, తదితర ప్రతిపక్షాలు ఇప్పుడు డీలిమిటేషన్ చేపడితే దక్షిణ భారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ సరికొత్త కుట్రలకు తెరలేపారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ, రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం జరిగిందని, అవేవీ ఫలించకపోవడంతో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ముందు పెట్టి ఇప్పుడు డీలిమిటేషన్ అంశంపై దుర్మార్గపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, డిఎంకె, కమ్యూనిస్టు పార్టీలు ఉత్తర- దక్షిణ భారతదేశం మధ్య విభజన తీసుకొచ్చేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.దక్షిణాది రాష్ట్రాల ప్రజల సంక్షేమానికి చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందన్న ఆయన భవిష్యత్తులోనూ చేస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ ఎన్‌డిఏ మిత్రపక్షంగా అధికారంలో ఉందని, కర్ణాటకలోనూ పార్టీ బాగా పుంజుకుందని, తమిళనాడులో కూడా తమ పార్టీ విజయావకాశాలను మెరుగుపర్చుకుంటుందని అన్నారు. దక్షిణాదిలో తమ పార్టీకి ప్రజల నుంచి సానుకూల వాతావరణం అవసరమైనప్పుడు డీలిమిటేషన్ పేరుతో తామెందుకు అన్యాయం

వివరాలు 2లో

# డీలిమిటేషన్‌పై శాసనసభలో తీర్మానం?

●నేడు గ్రాంట్ల అభ్యర్ధనలపై సిఎం ప్రతిపాదనలు

●శాసనసభలో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లులు



**హైదరాబాద్,మార్చి 23(తెలుగు వెలుగు):** నియోజకవర్గాల పునర్విభజన విధానంపై రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ ఆందోళన చేస్తున్న నేపధ్యంలో రాష్ట్రప్రభుత్వం సోమవారం డీ లిమిటేషన్‌పై తీర్మానం పెట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందంటూ ఇటీవల చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల సమావేశానికి ఇరు పార్టీల నేతలు హాజరై తమ గళం వినిపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డీ లిమిటేషన్ పై ప్రవేశ పెట్టనున్న తీర్మానాన్ని శాసనసభలో ఆమోదించనున్నట్లు సమాచారం. కాగా శాసనసభ సమావేశాల్లో భాగంగా సోమవారం ఎనిమిదవ రోజు 2025 26 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్ధనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనలు

వివరాలు 2లో




# సూర్యాపేటలో రోడ్డు ప్రమాదం..

- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

**సూర్యాపేట,మార్చి 23(తెలుగు వెలుగు):** సూర్యాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. చివ్వెం మండలం బీబీగూడెం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. ఆర్టీసీ బస్సు-కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులతో పాటు వారి ఎనిమిదేళ్ల కూతురు ప్రాణాలు కోల్పోయింది. మృతులను మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్, రేణుక, రితికగా గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# బండి సంజయ్‌కి అదొక్కటే తెలుసు.. ఇంకేం తెల్వదు : కేటీఆర్



**హైదరాబాద్,మార్చి 23(తెలుగు వెలుగు):** కేంద్రంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అయోధ్య తలంబ్రాల పేరుతోటి రేషన్ బియ్యం పంచి మొన్న ఎలక్షన్‌లల్ల ఒక్కసారి గెలిచిండ్రని ఎద్దేవా చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న సెంటిమెంటు పూసి మాయ జేసింద్రు తప్పితే.. తెలంగాణల వాళ్ల ఆటలు ఎన్నడూ సాగలే అన్నారు.'బండి సంజయ్‌ని తెలంగాణకు ఏం జేసింద్రని అడిగితే ఏం జెప్తడు. ఏం జెప్పడు. ఎందుకంటే ఆయనకు ఏ తెల్వదు. ఆయనకు ఒక్కటే తెలుసు. ఏందది మసీదు కూలగొడ్దాం. అండ్ల శవం దొరికితే మీది, శివం దొరికితే మాది అంటడు. అదొక్కటే తెలుసాయనకు. లేదంటే అన్నా ఇయ్యాలేం వారమే, రేపేం వారేమే, ఎల్లుండే వారమే అని అడుగుతడు. అంతే తప్ప వాళ్లు ఓ బడి తెచ్చింది లేదు, ఓ గుడి కట్టింది లేదు' అని కేటీఆర్ విమర్శించారు.'ఒక ఓటు ద్వారా తప్పుడు పాలకులను ఎన్నుకున్నందుకు ఐదేళ్ల శిక్ష పడింది. ఇగనైనా మనం మేలుకోవాలి. మంచి పాలకులను ఎన్నుకోవాలె. బీఆర్ఎస్‌ను ఓడగొట్టడానికి కాంగ్రెస్ పార్టీ అసూయ, ద్వేషం, ఆశ అనే మూడు ప్రయోగాలు చేసింది. స్థానిక నాయకత్వం మీద అసూయ నింపింద్రు. కేసీఆర్ మీద ద్వేషం పెంచింద్రు. ఓటర్లకు తులం బంగారం, రూ.15 వేల రైతుబంధు, పెన్షన్‌ల రెట్టింపు అని ఆశ పెట్టింద్రు.

వివరాలు 2లో



# వాణిజ్య ఒప్పందాలు వాస్తవం

- కానీ భారత్ ప్రథమం ఎల్లప్పుడూ
- యుఎస్‌తో బిటిఏపై విదేశాంగ మంత్రి జైశంకర్

**ముంబయి,మార్చి 23(తెలుగు వెలుగు):** వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి భారత ప్రభుత్వం ప్రస్తుతం మూడు ప్రధాన సంప్రదింపుల్లో పాల్గొంటున్నదని, వాటిలో ఒకటి యునైటెడ్ స్టేట్స్‌తో అని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ముంబయిలో 'బిజినెస్ టుడే మైండ్స్ 2025' సదస్సులో చెప్పారు. 'ప్రపంచ ఆర్థిక వ్యవహారాల సంప్రదింపుల సంగతికి వచ్చినప్పుడు వాణిజ్య ఒప్పందాలు ఎల్లప్పుడూ ప్రధాన స్థానం ఆక్రమిస్తుంటాయి.

వివరాలు 2లో

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

● ఇజ్రాయెల్ దాడిలో హమాస్ కీలక రాజకీయ నేత హతం ● హమాస్ రాజకీయ నాయకుడు సలాహ్ అల్‌బర్దావిల్, ఆయన భార్య హతం ● బందీలను విడిచిపెట్టకుంటే గాజాలోని భూభాగాలను ఆక్రమిస్తామని హెచ్చరిక ● తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇజ్రాయెల్‌కు హమాస్ హెచ్చరిక



**డైర్ అల్‌బలాహ్ (గాజా స్ట్రిప్),మార్చి 23(తెలుగు వెలుగు):** కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందన్న కారణంతో హమాస్‌పై వరుస దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ తన జోరును మరింత పెంచింది. తాజాగా శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత దక్షిణ గాజా స్ట్రిప్ పరిధిలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హమాస్‌కు చెందిన కీలక రాజకీయ నాయకుడు, అక్టోబర్ 7 నాటి ఊచకోత

వివరాలు 2లో



# ఎస్ఎల్‌బీసీలో 31వ రోజుకు చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్..

**అచ్చంపేట,మార్చి 23(తెలుగు వెలుగు):** దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ ఆదివారం 31వ రోజుకు చేరుకున్నది. టన్నెల్ ఆఫీస్ వద్ద జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉన్నతాధికారులతో టన్నెల్ లోపల చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.కలెక్టర్ మాట్లాడుతూ డీ-1, డీ-2 ప్రదేశాల్లో మట్టి తవ్వకాలు, డి-వాటరింగ్‌ను బయటకు పంపే ప్రక్రియ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాద ప్రదేశాన్ని మినహాయించి మిగిలిన ప్రాంతాల్లో సహాయక చర్యలు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని వివరించారు. సంఘటన జరిగిన నాటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లో 24 గంటల పాటు శ్రమిస్తున్నాయని వెల్లడించారు.

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

## వాణిజ్య ఒప్పందాలు వాస్తవం

(మొదటి పేజీ తరువాయి)


ఇది ఇప్పుడు మరింతగా ఉన్నది. ఈ వాస్తవాన్ని భారత్ గుర్తించి తీరాలి. ప్రస్తుతం మేము ముఖ్యంగా మూడు ప్రధాన సంప్రంపుల్లో ఉన్నాం యూరోపియన్ యూనియన్ (ఇయు), యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఎలు), యునైటెడ్ స్టేట్స్ (యుఎస్) ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై చర్చలు సాగుతున్నాయి. ఈ వారమే మేము న్యూజిలాండ్‌తో కూడా సంప్రదింపులు ప్రారంభించాం.మరి కొన్ని కూడా జరగబోతున్నాయి' అని మంత్రి తెలియజేశారు. ప్రతీకార టారిఫ్‌లు విధిస్తామని యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదరించిన తరువాత భారత్ ప్రయోజనాలకే అగ్ర ప్రాధాన్యం ఇస్తామని కేంద్రం పునరుద్ఘాటించింది. సునిశిత టెక్నాలజీలను భారత్ పొందే విషయంలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందని జైశంకర్ చెప్పారు. 'భారత్ ప్రథమం' విధానాన్ని తాము అనుసరిస్తామని జైశంకర్ మరొకసారి చెప్పారు. 'వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ విషయంలో భారత్ ప్రథమం దృక్పథంతో ముందుకు సాగుతాం. ఈ సంబంధాల్లో ఇప్పటి వరకు అందుకోని సామర్థ్యాలను సాధించే అవకాశం గురించి కూడా ఆలోచనలు ఉంటాయి.ఇంతకు ముందు మా ఎఫ్‌టిఎలలో చాలా వరకు ఆసియా ఆర్థిక వ్యవస్థలతో ఉన్నాయి. వాటిలో అనేకం పోటీ లక్షణంతో ఉన్నాయి. గల్ఫ్, పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలతో సంప్రదింపుల ద్వారా సమతూకం సాధించడం ఆర్థికంగా లాయకీ కావడమే కాకుండా వ్యూహాత్మకం కూడా' అని మంత్రి వివరించారు. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందానికి వచ్చేందుకు 'వివిధ స్థాయిల్లో' యుఎస్ ప్రభుత్వంతో భారత్‌తో సంప్రదింపులు సాగిస్తూనే ఉంటుందని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) అధికార ప్రతినిధి రణ్‌ధీర్‌జైశ్వాల్ శుక్రవారం తెలియజేశారు.

## మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణలో పురోగతి

**- మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉంది**

**- కేంద్ర న్యాయ శాఖ మంత్రి మేఘ్వాల్**

**ఇంఫాల్,మార్చి 23(తెలుగు వెలుగు):** మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణ ప్రక్రియలో పురోగతి సాధించినట్లు, మరింత ముందుకు సాగవలసిన అవసరం ఉన్నట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఆదివారం చెప్పారు. మణిపూర్ హైకోర్టు 12వ వార్షికోత్సవం సందర్భంగా ఇంఫాల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమం అనంతరం మేఘ్వాల్ విలేకరులతో మాట్లాడారు. 'ప్రశాంతత పునరుద్ధరణ ప్రక్రియలో మేము పురోగమించాం. ఈ విషయమై మరింత ముందుకు సాగవలసిన అవసరం ఉంది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన అనంతరం ఈ అంశంపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించి, శాంతి పునరుద్ధరణ ఆవశ్యకత గురించి నొక్కిచెప్పాం.అతిత్వరలో రాష్ట్రంలో తిరిగి శాంతిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిబద్ధమై ఉంది' అని మంత్రి తెలిపారు. హైకోర్టు వార్షికోత్సవ సభలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ, 'మణిపూర్‌లో ప్రస్తుత శాంతి పునరుద్ధరణ ప్రక్రియ వేగం పుంజుకోవాలని ప్రార్థిస్తున్నాను. దీని వల్ల రాష్ట్రం పురోగమించి, వికసిత్ భారత్‌కు తోడ్పడగలదు' అని చెప్పారు. రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జస్టిస్ వర్మ నివాసంలో నగదు స్వాధీనం వివాదంపై విలేకరుల ప్రశ్నకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి సమాధానం ఇస్తూ 'సుప్రీం కోర్టు ఆ వ్యవహారాన్ని దర్యాప్తు చేస్తోంది%ం% కమిటీ నివేదిక రానివ్వండి%ం% ఆ తరువాత మాట్లాడతాం' అని చెప్పారు.జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ప్రతినిధివర్గం మణిపూర్‌లో రెండు రోజుల పర్యటనలో ఉన్నది. శనివారం వారు సహాయ శిబిరాలను సందర్శించి, అంతర్గత నిర్వాసితులతో సంభాషించారు. ఆ ప్రతినిధివర్గం చురాచంద్‌పూర్ జిల్లా లమ్కాలో మినీ సెక్రటేరియట్‌లో న్యాయ సేవల శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని, న్యాయ సహాయ క్లినిక్‌ను వర్చువల్‌గా ప్రారంభించింది. మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణకు సంఘటితంగా కృషి చేయవలసిందిగా ప్రజలకు జస్టిస్ గవాయ్ విజ్ఞప్తి చేశారు. ఈ ఈశాన్య రాష్ట్రంలో 'ప్రస్తుత సంక్షిప్త దశ కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సాయంతో త్వరలోనే పరిసమాప్తం కాగలదనే ఆశాభావాన్ని జస్టిస్ గవాయ్ వ్యక్తం చేశారు.



## పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది పెట్టుబడుల విలువ నాలుగు రెట్లు ఎక్కువ. అమెరికా, సౌత్ కొరియా, సింగపూర్ దేశాల పర్యటనలో ముఖ్యమంత్రి మరో 14,900 కోట్ల రూపాయలు పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. దీంతో పారిశ్రామిక రంగానికి ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం పెద్దపీట వేసింది. గత ఏడాది బడ్జెట్‌లో రూ. 2543 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఈ సారి పరిశ్రమల శాఖకు ఈ బడ్జెట్ లో 3,527 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు.అదనంగా రూ.984 కోట్లను పెంచారు. సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో ఎంఎస్ఎంఈ పాలసీ 2024ను తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చింది. రాబోయే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం నాలుగు వేల కోట్ల రూపాయలు (4,000 కోట్లు) ఖర్చు చేసి, 25,000 కు పైచిలుకు కొత్త ఎంఎస్ఎంఈపరిశ్రమలను స్థాపించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పాలసీతో స్వయం సహాయక బృందాలు, ఎంఎస్ఎంఈ లుగా మారేందుకు అన్ని దశల్లో సహాయం అందించనున్నారు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐ.టి ఆధారిత సేవలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సేవా రంగం అభివృద్ధికి దోహదపడే సానుకూల ప్రభుత్వ కీలక నిర్ణయాల ఫలితం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజి రంగం గత సంవత్సరంగా ఎంతో అభివృద్ధి చెందింది. కృత్రిమ మేథ, బ్లాక్ చైన్ వంటి కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునిక ప్రక్రియల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. యుఎస్ఏ, యుకె, నెదర్లాండ్స్, మలేషియాతో పాటు దాదాపు 100 దేశాల కంపెనీ యజమానులు, ఏఐ నిపుణులు, స్టార్టప్‌లు, విద్యార్థులతో సహా 10,000 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ కు హాజరయ్యారు. ఫ్యూచర్ సిటీలో అంతర్భాగంగా 200 ఎకరాల్లో ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నారు. ఈ ఏఐ సిటీ ప్రపంచంలోని పారిశ్రామిక దిగ్గజ కంపెనీలకు కేంద్రంగా మారనుంది. గూగుల్ కంపెనీ ఇక్కడ ఏఐ ఆధారిత యాక్సిలరేటర్ సెంటర్ ను నెలకొల్పేందుకు సిద్ధంగా ఉంది.పారిశ్రామిక ప్రోత్సాహకాలు : నూతన పారిశ్రామిక పార్కుల్లో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామికవేత్తలకు, 15 శాతం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేటాయించాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 50 లక్షల రూపాయల పరిమితికి లోబడి50 శాతం వరకు భూమి ధరలో రాయితీని ఇస్తుంది. అదనంగా ప్రైవేట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల అభివృద్ధిని ప్రోత్సహించడానికిప్రభుత్వం స్టాంప్ డ్యూటీ తగ్గింపులు, విద్యుత్ వినియోగ చార్జీలు, భూమి ధర రాయితీలను అందించనున్నారు. ఆర్థిక సవాళ్లను పరిష్కరించడానికి, పాలసీలో మూలధన పెట్టుబడి రాయితీ పథకాన్ని కూడా ప్రవేశపెట్టారు. అలాగే రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గ్రీన్ ఫీల్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఔషధాల తయారీ కంపెనీలకు, బయోటెక్ , లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి గ్రీన్ ఫీల్ ఫార్మా క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం తోడ్పడనుంది. యాంటీ బయాటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, కాస్మో టిక్స్ సంబంధితఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యత ఉంటుంది.

## ఎన్నికలకు ముందు రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్లు రద్దు అంటూ దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని ప్రశ్నించారు. అలా అన్యాయం చేయడం వల్ల ఇంకా తామే నష్టపోతామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీకి ఇటువంటి ఆలోచన ఏదీ లేదని, కోరి నష్టాన్ని తామెందుకు తెచ్చుకుంటామని చెప్పారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కర్ణాటకలో, తెలంగాణలో గెలిచేలా, తమిళనాడులో మరింత పట్టు సాధించేలా అంకితభావంతో పని చేస్తున్నామని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక, తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికలతో పాటు, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రజలు బీజేపీకి మద్దతుగా తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు.

**కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల అసలు రంగు ఇప్పుడు బయటపడింది...** పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై చెన్నై వేదికగా జరిగిన సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీపడి మాట్లాడటం చూస్తుంటే వారి అసలు రంగు బయటపడిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రెండు పార్టీలు ఒకే వేదికపై ఒకే అంశంపై కలిసి పని చేయడం, మాట్లాడడం చూస్తుంటే ఆ పార్టీల మధ్య స్నేహం ఉందన్న అంశం ప్రజలకు వెల్లడైందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాత బంధం బయటపడిందని చురకలు వేశారు. దేశంలో లేని సమస్యను సృష్టించి, బీజేపీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ రెండు పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజనపై ఇప్పటివరకు పార్లమెంటులో లేదా కేబినెట్లో ఎటువంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు.కానీ, అవకాశవాద పార్టీలు దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని తప్పుడు ప్రచారం చేస్తూ దిగజారారుడు రాజకీయాలకు తెరలేపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతీయ పార్టీల స్వప్రయోజనాలే కనిపిస్తున్నాయని విమర్శించారు. దక్షిణాదిలో బీజేపీ బలపడకూడదనే రాజకీయ కుట్రతోనే కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్రం అన్ని రాష్ట్రాలకు సమన్యాయం చేస్తుందని, డీలిమిటేషన్ విధివిధానాలపై ఇంకా చర్చే జరగలేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. దక్షిణాది ప్రజల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందన్న ఆయన దక్షిణాది రాష్ట్రాలకు ఏదో జరిగిపోతోందని ప్రచారం చేయడం సరికాదంటూ హితవు పలికారు. చెన్నైలో జరిగిన సమావేశానికి మరెందుకో ఎంఐఎంను తీసుకెళ్లలేదని ఎద్దేవా చేశారు.

**హామీలపై దృష్టిపెట్టండి..** ఎన్నిలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంపై దృష్టి పెట్టాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఆరు గ్యారంటీల గురించి ప్రజలు ఎదురు చూస్తున్నారని వాటి అమలుపై దృష్టిపెడితే బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలిపారు. ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలి గానీ, ఇంకా ఏమీ మొదలు కాని డీలిమిటేషన్ పేరుతో కేంద్రంపై విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. అసలు డీలిమిటేషన్ జరగాలంటే ముందుగా జనాభా లెక్కల సేకరణ జరగాలని, పార్లమెంటులో చట్టం చేయాలంటే మేధావులు, రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.ఇందులో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్న సంగతి చెన్నై సమావేశానికి వెళ్లిన వారికి తెలియకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ చేస్తున్న ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొంటామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు డీలిమిటేన్‌పై ఏమైనా చట్టాలు ఉన్నాయంటే అవి కాంగ్రెస్ హయాంలో చేసినవేనని గుర్తు చేశారు. కేవలం తమిళనాడులో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్టాలిన్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇప్పుడు డీలిమిటేషన్ నాటకానికి తెరలేపారని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ, మజ్లిస్ పార్టీలు ఒక్కటైనా తెలంగాణ ప్రజల మద్దతుతో ఆ మూడు పార్టీలను సమర్థవంతంగా బీజేపీ ఎదుర్కొంటుందన్నారు.

## బండి సంజయ్‌కి అదొక్కటే తెలుసు.. ఇంకేం తెల్వదు : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

వాళ్ల ప్రయోగాలు ప్రజలపై పనిచేయడంలో ప్రజల తప్పు లేదు. మన తప్పే ఉంది. కేసీఆర్ ప్రజలకు చెప్పమన్నది మనం సరిగ్గా చెప్పుకోలేకపోయినం.' అని అన్నారు.'కేసీఆర్ హయాంలో దినదినాభివృద్ధి చెందిన తెలంగాణ ఇవాళ కాంగ్రెస్ పాలనలో ఆగమైతున్నది. తెలంగాణను కాపాడుకోవాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలె. ఏప్రిల్ 27 తర్వాత కొత్తగా మెంబర్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించుకుందాం. కమిటీలను నిర్మించుకుందాం. కమిటీల్లో ప్రజల మధ్య ఉండే నాయకులకు చోటు కల్పిద్దాం. ప్రజలకు కాంగ్రెస్, బీజేపీ ఎట్ల అన్యాయం చేసినయో వివరించేలా మన నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలె. అందుకోసం అన్ని జిల్లా కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు పెట్టుకుందాం. ఒకవేళ రేవంత్‌రెడ్డికి బుద్ధొచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తం. ఈ సారి కరీంనగర్‌లోని 13 స్థానాల్లో గులాబీ జెండా ఎగిరేలా పనిచేద్దాం. పార్టీకి టికెట్ ఇచ్చిన అభ్యర్థి వెంటే క్యాడర్ నడువాలి. వ్యక్తిగత కక్షలకుపోతే అవతలి అభ్యర్థికి లబ్ధి జరుగుతది. 2028లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేద్దామని శపథం చేద్దాం.' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ఏప్రిల్ 2న జంతర్ మంతర్ వద్ద బిసి పోరుగర్జన

**● పార్లమెంటులో బిసి రిజర్వేషన్ బిల్లులు ఆమోదించాలి: జాజుల శ్రీనివాస్ గౌడ్**



**హైదరాబాద్,మార్చి 23(తెలుగు వెలుగు):** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బిసి బిల్లులను ఆమోదించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిసి బిల్లు చట్టబద్ధతకు సహకరించిన బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలో కూడా ఈ బిల్లుకు ఆమోదం పొందేందుకు కూడా తగిన సహకారం అందించాలని కోరారు. పోరాటం గల్లీలో ముగిసింది, ఇక ఢిల్లీలో చేపడుతున్నామని ప్రకటించారు. బిసి ముస్లింలను సాకుగా చూపించి బిల్లును ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యోచిస్తోందని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.ఒకవేళ పెండింగ్‌లో పెడితే కేంద్ర ప్రభుత్వానికి బిసి సత్తా చూపిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లుకు మద్దతునిచ్చిన బిజెపి ఢిల్లీలో ఇవ్వమని అంటున్నారని, రెండు నాల్కల ధోరణి ఎందుకని ఆయన ప్రశ్నించారు. మహిళా బిల్లులో బిసి మహిళలకు ఎందుకు కెటాయించడం లేదని ప్రశ్నించారు. ఏప్రిల్ 2లోగా పార్లమెంటులో బిసి బిల్లును ఆమోదించాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లక్షలాది మంది బిసిలతో పోరు గర్జన నిర్వహిస్తామని హెచ్చరించారు. 29 రాష్ట్రాల నుండి లక్షలాది మందితో బిసి దండు ఢిల్లీని ముట్టడించబోతోందన్నారు. కేంద్రం ద్వంద్వ విధానాలు పాటిస్తే అక్కడ అగ్గి రాజేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఛలో ఢిల్లీ పోస్టర్లను జాజుల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేశ్ చారి, కనకాల శ్యామ్ కురుమ, మణిమంజరి, సాగర్, బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌పై శాసనసభలో తీర్మానం?

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టనున్నారు. పురపాలన, పట్టణాభివృద్ధి కింద రూ. 16436,69,65,000 మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని కోరను న్నారు. అలాగే సాంఘీక సంక్షేమం కింద రూ. 35694,29,95,000 సొమ్ము, గిరిజన సంక్షేమం కింద రూ. 15177,96,06,000 సొమ్ము, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కింద రూ.3590,77,83,000 సొమ్ము మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. ఐటి,పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశ్రమలు, వాణిజ్యం కింద రూ.2477,19,60,000 సొమ్ము, సమాచార, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ల కింద రూ.774,15,69,000 సొమ్ము మంజూరు చేయాలని మంత్రి ప్రతిపాదిస్తారు.అలాగే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ కింద రూ. 10333,12,96,000 మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. అలాగే గ్రామీణాభివృద్ధి కింద రూ. 13741,43,000, మహిళా శిశు, వికలాంగుల సంక్షేమం కింద రూ. 2792,07,09,000 సొమ్ము ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెనుకబడిన తరగతుల సంక్షేమం కింద రూ. 11405,31,12,000 మించిన సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. అనంతరం 2025 తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ) బిల్లును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదిస్తారు. అలాగే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరాతో పాటు) మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క దనసరి తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లును పరిశీలనలోకి తీసుకుని ఆమోదించాలని ప్రతిపాదిస్తారు.

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

(మొదటి పేజీ తరువాయి)



సూత్రధాని సలాహ్ అల్‌బర్దావిల్ సహా కనీసం 19 మంది పాలస్తీనియన్లు హతమయ్యారు.హమాస్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ గ్రూప్ రాజకీయ కార్యాలయంలో సభ్యుడుగా ఉన్న బర్దావిల్, ఆయన భార్య మరణించినట్లు పాలస్తీనా మీడియా తొలుత వెల్లడించింది.ఆ తరువాత హమాస్ మీడియా సలహాదారు తాహెర్ అల్ నోనో కూడా సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని నిర్ధారించారు. బర్దావిల్, ఆయన భార్య వారి స్థావరంలో ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఇజ్రాయెల్ జరిపిన క్షిపణి దాడుల్లో మరణించినట్లు అల్ నోనో తెలిపారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరిగిన తొలి దశ కాల్పుల విరమణ ఉల్లంఘనకు గురైందంటూ ఇజ్రాయెల్ మళ్లీ కాల్పులతో విరుచుకుపడుతోంది. గత మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 400 మందికి పైగా మృతి చెందారు. వారిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం మార్పులను హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలియజేశారు. కాగా, ఇజ్రాయెల్ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది.ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ భారీ మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని హమాస్ హెచ్చరించింది. కాగా, గురువారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 85 మంది మృతిచెందారు. బందీలను విడిచిపెట్టకుంటే గాజాలోని భూభాగాలను ఒక్కొక్కటిగా ఆక్రమిస్తామని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి కాట్జ్ హమాస్‌ను హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా, హమాస్‌తో పొత్తు ఉన్న యెమెన్‌లోని ఇరాన్ మద్దతు ఉన్న తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్‌పై మరొక క్షిపణి ప్రయోగించారు. దీనితో వైమానిక దాడుల సైరన్లు మోగాయి. ఆ క్షిపణిని అడ్డుకున్నామని, ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం గురించిన సమాచారం ఏదీ లేదని ఇజ్రాయెలీ మిలిటరీ తెలియజేసింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 24 మార్చి 2025



## జిన్నారంలోని మెదక్ ఎంపీ రఘునందన్న జన్మదిన వేడుకలు



**జిన్నారం:** జిన్నారం మండలం ఆధ్వర్యంలో మెదక్ ఫైర్ బ్రాండ్, మా వకీల్ సాబ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు జిన్నారం మండలంలోని జిన్నారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలోజిన్నారం మండల కేంద్రంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది బాయ్స్ హాస్టల్ లోమరియు హాస్పిటల్లో, మరియు గ్రామంలో విద్యార్థులకు, రోగులకు, ప్రజలకు పండ్లు,స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు పుట్టినరోజు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటలో మెదక్ పార్లమెంటు సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారి 59 వ జన్మదినోత్సవం సందర్భంగా సదాశివపేట పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వోదెల మాణిక్ రావు గారు మాట్లాడుతూ పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన సంవత్సర కాలంలో పటాన్ చెరువు వరకు మెట్రో రైలు,నవోదయ పాఠశాల సాధించారని తెలిపారు జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, సుధాకర్ మాట్లాడుతూ తిరుపతి వెళ్ళినప్పుడు ప్రజాప్రతినిధులు ఇచ్చే సిఫారసు లేఖలు తీసుకోనటువంటి టిటిడి దేవస్థానం రఘునందన్ రావు చొరవతో తెలంగాణ నాయకుల సిఫారసు లేఖలను పరిగణంలోకి తీసుకుంటామని తెలియజేయడం జరిగిందని అలాగే తన జన్మదినోత్సవం సందర్భంగా 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉచితంగా అంబులెన్స్ లను అందజేయడం జరుగుతుందని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది జిల్లా నాయకులు అంబదాస్ వీర కృష్ణారెడ్డి పట్టణ నాయకులు గొర్లిల్ల శివలింగం ఉషన్న గారి శ్రీశైలం విజయ్ కుమార్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డినీ కలవడం జరిగింది

**తెలుగు వెలుగు మార్చి 23 శంకరపల్లి:** మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని కలిసిన శంకరపల్లి కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ చంద్రములప్ప నాయకులు గోపాల్ రెడ్డి రఘునందన్ రెడ్డి



# కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

● బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి





**బొల్లారం:** బొల్లారం పారిశ్రామిక వాడలోని పేద ప్రజలకు అత్యధిక స్థాయిలో కార్పొరేట్ వైద్య సేవలను అందించడం అభినందనీయమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు అన్నారు. శ్రీ జగన్నాథ్ ఉత్కల్ సంస్కృతి సంఘం తెలంగాణ ఒడిశా డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వైయస్సార్ కాలనీ లోని పూరి జగన్నాథ్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి గారికి వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పేద మధ్యతరగతి వలస కార్మిక కుటుంబాలకు ఒడిశా డాక్టర్స్ అసోసియేషన్ తరపున అన్ని రకాలైన వైద్య సేవలను ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో అందజేయడం అభినందనీయమన్నారు. ఆయా విభాగాలకు చెందిన వైద్య నిపుణులు శిబిరంలో రోగులకు రక్త పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించే శిబిరంలో పారిశ్రామిక వాడ ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులను, వైద్య బృందాన్ని స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ గారు, చంద్రయ్య గారు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ రాజు గారు, దిననాథ్ గారు, రాజారామ్ గారు, చక్రపాణి గారు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ గారు, నరేందర్ గారు, శేఖర్ గారు, నర్సింహ్లు గారు, శ్రీను గారు, జగన్ గారు, నవీన్ గారు, ఒడిశా వైద్య బృందం భీమల్ పాండే గారు, అమిత్ మొహం తీ గారు, రాకేష్ పండా గారు, దేబరాజు రెడ్డి %స్త్ముుతీబ%, లలతెందు కుమార్ గారు, సునీల్ కుమార్ గారు, భరత్ విజయ్ పురోహిత్ గారు, నిహార్ రంజన్ ప్రధాన్ గారు, అనురాధ పండా నివేదిత గారు, శ్రీ జగన్నాథ్ ఉత్కల్ సంస్కృతి సంఘం సభ్యులు గిరి గారు, శ్రీను గారు, పద్మ గారు, స్థానికులు, రోగులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటించాలి

● భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య లౌకిక విలువలని కాపాడాలి

● సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** దేశంలో ఉన్న ప్రజలందరూ మతసామరస్యంతో కలిసిమెలిసి ఉండాలని భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగంలో ఉన్న ప్రజాస్వామ్యం లౌకిక తత్వం సోషలిజం అనే లక్ష్యాలను ప్రతి ఒక్కరూ కాపాడాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు పిలుపునిచ్చారు సిఐటియు యూనియన్ మాజీ జాయింట్ సెక్రెటరీ హాజీ ఆధ్వర్యంలో నిన్న రాత్రి గ్యాస్ ఆఫీస్ ఎదురుగా మజీద్ దగ్గర ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు అందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. భారతదేశంలో మన రాజ్యాంగం ప్రకారం ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలి మతసామరస్యాన్ని అందరూ పాటించాలని అన్నారు. మన భారతదేశం సామరస్యానికి ఒక ప్రతీక. అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యం లౌకృతత్వం సోషలిజం లక్ష్యాలకు కాపాడడంలో సిఐటియు ముందు వరుసలో ఉంటుంది అన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మతసామరస్యాన్ని పాటించాలని, దేశ అభివృద్ధి కోసం ముందు వరుసలో ఉండాలి అని అన్నారు. కొన్ని శక్తులు దేశం లో ప్రాంతాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయి వీటి పట్ల ప్రజలందరూ అప్రమత్తంతో ఉండాలని ఆయన అన్నారు. సదాశివపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించినందుకు ముస్లిం సోదరులకు అందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు ఈ ఇఫ్తార్ విందులో అపాల్గొని జయప్రదం చేసినందుకు %ఎతీట% కార్మిక సోదరులందరికీ ప్రతి ఒక్కరికి ఆయన పేరు పేరునా ధన్యవాదములు తెలియజేశారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ సిఐటి జిల్లా కార్యదర్శి జి సాయిలు సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు హాజీ రాజు శేఖర్ శ్రీనివాస్ లక్ష్మయ్య గోవర్ధన్ %ఎతీట% కార్మిక సోదరులందరూ పాల్గొన్నారు

# దేశం మనం ఏం చేసామో చెప్పదు మనం ఏం చేయాలో నిర్ణయించుకోవాలి.. భగత్ సింగ్ కలలను సహకారం సహకారం చేయాలి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలో సిద్ధాపూర్ కాలనీలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజుగారు సుక్కు దేవ్ 94 వా వర్ధంతిని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూభగత్ సింగ్ %–% యువత కోసం జీవించిన వీరుడు!ఈరోజు మనం ఒక మహనీయుడు, ఒక అమర వీరుడు, ఒక యుగ పురుషుడు గురించి మాట్లాడుకుంటున్నాం.... ఆయన పేరు కేవలం చరిత్ర పుస్తకాల్లోనే కాదు, మన హృదయాల్లో నింపుకోవలసిన అక్షరాలను పోలినది. ఆయన పేరు భగత్ సింగ్! మనందరం దేశభక్తిని ప్రేమిస్తాం. కానీ నిజమైన దేశభక్తి అంటే ఏమిటి? జెండా పట్టుకుని నినాదాలు చేయడమా? లేక పాటలు పాడడమా? కాదు! దేశాన్ని ప్రేమించడం అంటే దాన్ని మెరుగుపరిచేందుకు పని చేయడం, పోరాడటం, అవసరమైతే ప్రాణాలను అర్పించడమే. ఈ మాటల్ని తన జీవితంతో చూపించిన వ్యక్తి భగత్ సింగ్! భగత్ సింగ్ %–% బాల్యం నుంచే ఒక వీరుడు ఒక వ్యక్తి యోధుడిగా మారాలంటే, చిన్నప్పటి నుంచి ఆ తపన ఉండాలి. భగత్ సింగ్ 1907లో పంజాబ్‌లో జన్మించాడు. ఆయన పుట్టిన నాటి నుంచే స్వాతంత్ర్యం కోసం పోరాడే కుటుంబం ఆయన చుట్టూ ఉండేది. చిన్నతనంలోనే, తన స్కూల్ బాగాబస్తీ (%ధీుస్త్రష్ట ధీుర్ఱ%) వద్ద జరిగిన జలియన్‌వాలా బాగ్ హత్యాకాండ గురించి తెలిసినప్పుడు, ఆయన చిన్న వయసులోనే తల్లి తండ్రులతో ఇలా అన్నాడు %–%“నాన్నా, నేను ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించడానికి సిద్ధంగా ఉన్నాను!”చిన్నవాడేనా? కానీ ఆలోచనలు మాత్రం ఓ యుగాన్ని మార్చగలవి!విప్లవం %–% ఆయన ఊపిరి!భగత్ సింగ్ జీవితం నిండు విప్లవం. 1928లో బ్రిటిష్ పోలీసులు లాలా లజపతి రాయ్ పై దుర్మార్గంగా దాడి చేసి చంపినప్పుడు, భగత్ సింగ్ సహించలేకపోయాడు. “ఈ అన్యాయాన్ని చూస్తూ ఉండలేను!” అని ప్రతిజ్ఞ చేశాడు. ఆ దుర్మార్గాన్ని జరిపిన పోలీస్ అధికారి జేమ్స్ సాండర్స్‌ను హత్య చేశాడు. “బ్రిటిష్ వాళ్లు గద్దెనెక్కితే మనం బానిసలుగా ఉండాలి. వీరిని గద్దెదించితే మనం స్వతంత్రులం!” అని నినదించాడు. అతడు కేవలం బలమైన యువకుడే కాదు, బలమైన ఆలోచనలు కలిగిన మహానాయకుడు!సెంట్రల్ అసెంబ్లీలో బాంబు %–% దేశాన్ని మేల్కొల్పిన ధైర్యం!భగత్ సింగ్ ఆలోచనలు నమ్మకం కంటే తక్కువేమీ కాదు. 1930లో బ్రిటిష్ ప్రభుత్వం దేశానికి చట్టాలను రుద్దేందుకు ప్రయత్నించింది. భగత్ సింగ్, బటుకేశ్వర్ దత్, ఇద్దరూ అసెంబ్లీలో బాంబు పేల్చారు. ఈ బాంబులు ప్రాణహాని కలిగించలేదు, కానీ విప్లవం కోసం దేశాన్ని మేల్కొలిపాయి!భగత్ సింగ్ అక్కడ నుంచి పారిపోలేదు. “నన్ను అరెస్టు చేయండి!” అన్నాడు. ఎందుకంటే ఆయనకు భయమే లేదు. “మరణం నన్ను భయపెట్టదు!”భగత్ సింగ్‌ను జైలులో వేధించారు. కానీ ఆయన ఏమన్నారు?“మీరు నన్ను చంపినా, నా ఆలోచనలను చంపలేరు. మరి కొన్నేళ్లలో ఈ దేశం నన్ను మరచిపోదు. నా పేరు ప్రతి యువకుడి గుండెల్లో నినాదంగా మారుతుంది!”ఆయన పుస్తకాలు చదివాడు, భగత్ సింగ్ జైలు గదిలో కూడా ఒక విప్లవ వేదికను మార్చుకున్నాడు! ఆయన చివరి క్షణాల్లో కూడా నవ్వుతూ “ఇంకలాబ్ జిందాబాద్!” అన్నా డివైఎఫ్ఐ నాయకులు ప్రశాంత్ మహేష్ చిన్న రాజు రాజు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుడు రామకృష్ణకు గౌరవ డాక్టరేట్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా,సదాశివపేట మండలం,నిజాంపూర్(కే) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోట్రు.రామకృష్ణ కు విద్యా సామాజిక సేవలకు గాను ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ జర్మనీ వారు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు.మార్చ్ 23 ఆదివారం తమిళనాడు లోని,పాండిచ్చేరిలో షెన్ బగ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఒక కార్యక్రమం లో యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ చీఫ్ డైరెక్టర్ డా.ప్రభు రాజేంద్రన్, రిజిస్ట్రార్ డా.గోపి కన్నన్, ప్రెసిడెంట్ వైభవ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ మైసూర్ డాక్టర్ అంబికా నజరేత్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ సాంస్క్రిట్ ఏన్షియంట్ యోగ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ చెల్లదురై,చైర్మన్ ఆఫ్ సివోనా హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కోయంబత్తూర్ డాక్టర్ లక్ష్మీకాంతన్,నేషనల్ ప్రెసిడెంట్ నేషనల్ రైట్స్ ఆర్గనైజేషన్ డాక్టర్ ఖదీర్వెల్ ,డా.కిమ్ ,సురేష్ బాబు, దేవేంద్రన్,కర్ణాటక ఫిల్మ్ డైరెక్టర్ అశ్వత్,వెంకటరత్నం మొదలగు వారు పాల్గొన్నారు.రామకృష్ణ కు ఇది రెండవ గౌరవ డాక్టరేట్. 2022 లో ద సౌత్ వెస్టన్ అమెరికన్ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పొందినారు. డాక్టరేట్ పొందిన రామకృష్ణను మండల విద్యాధికారి శంకర్, నోడల్ అధికారి సుధాకర్, నిజాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, గ్రామస్తులు, స్నేహితులు, విద్యార్థులు,అభినందించారు.



తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా గుండు లక్ష్మణ్‌ని సన్మానించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 23:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర విద్యసేవ విజనాతి విధ్వజ్జన పరిశ్రమం(పిఆర్టియు) రాష్ట్ర అధ్యక్షులు గా గుండు లక్ష్మణ్ ఎన్నికల సందర్భంగా వారిని ఘనంగా పూలమాలతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుండు లక్ష్మణ్ మొదటగా పిఆర్టియు సంఘంలో ఒక సభ్యునిగా చేరి అంచలంచెలుగా ఎదిగి మారుముల ప్రాంతమైన మన నారాయణఖేడ్ నుండి పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులుగా గుండు లక్ష్మణ్ ఎన్నికవడం గొప్ప విశేషం మరియు మన నారాయణఖేడ్ కు గర్వకారణం ఆయన మును ముందు రోజుల్లో ఇంకా పెద్ద స్థాయిలో ఎదగాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు సంగారెడ్డి జిల్లా పిఆర్టీయు సంఘం సభ్యులు మరియు ఖేడ్ నియోజకవర్గ పిఆర్టీయు సంఘం సభ్యులు ఉపాధ్యాయ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు

## క్యాన్సర్ సర్వేపై ఎమ్మెల్యే నల్లమిల్లి అసంతృప్తి

- సర్వేపై పట్టువదలని (విక్రమార్కుడు) నల్లమిల్లి
- కెమికల్ ఫ్యాక్టరీ వలనే వ్యాధులంటూ ప్రజల్లో ఆందోళన







**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో అనుకోని రీతిలో ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో సభ దృష్టికి తీసుకు వెళ్లడం అంతే వేగంగా ముఖ్యమంత్రి కార్యాలయం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్పందించడం జరిగింది.దీంతో శనివారం బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల పై ఇంటింటి సర్వే చేపట్టడం జరిగింది. ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులు, ఎనిమిది మంది డాక్టర్లు, 98 మంది సిబ్బందితో ఆరోగ్య సర్వే చేపట్టారు. గ్రామంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పర్యటించి క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో 2,492 గృహాల్లో సుమారు పదివేల మంది జనాభా ఉన్నట్లు క్యాన్సర్ కేసులు నమోదు నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తం చేసి ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.అంకాలజిస్ట సూచనలు, సలహాలు అనుసరించి క్యాన్సర్ కేసులు గుర్తించి తదుపరి వైద్య పరీక్షలు చేపట్టనున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అయితే శనివారం రాత్రికే జాతీయ సగటు కంటే తక్కువగా బలభద్రపురంలో క్యాన్సర్ కేసులు నమోదు అయినట్లు కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. దీంతో ఆదివారం బలభద్రపురంలో క్యాన్సర్ నిర్ధారణ కోసం సర్వే జరుగుతున్న తీరు పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం జరిగిన సర్వే లోపభూయిష్టంగా ఉందని ఇంటింటి సర్వే చేసి హెల్త్ అధికారులు ఇక్కడ ఆరు కేసులు మాత్రమే ఉన్నాయని చెప్పడం పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి ఆశ్చర్య వ్యక్తం చేశారు. అధికారులు పీహెచ్సీలో సమాచారం మాత్రమే తెలుపుతున్నారని తానే క్యాన్సర్ బారిన పడిన 15 కుటుంబాలను పరామర్శించడం జరిగిందని చెప్పడంతో కమిషనర్ తక్షణం హెల్త్ బృందాలను పంపడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. బలభద్రపురం ప్రాంతంలో గల కెమికల్ ఫ్యాక్టరీ వలన అనేకమంది క్యాన్సర్ బారిన పడుతున్నారనే ప్రచారం సాగుతోందని ఆ కెమికల్ ఇండస్ట్రీ అనేక ప్రమాదకర రసాయనాలతో కూడిన ముడి సరుకు, ఉత్పత్తి జరగడంతో వందలాది వాహనాలు తిరగడం కూడా జరుగుతుందని ఇవన్నీ పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వైద్యాధికారులు పూర్తిగా గ్రామంలోకి వెళ్లలేదని అంకాలజిస్ట్ సపోర్ట్ లేకుండా మెడికల్ స్టాఫ్ ఎంతమందికి క్యాన్సర్ ఉందో నిర్ధారించగలరని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రశ్నించారు. శనివారం రాత్రి జరిగిన ప్రభుత్వ ఉన్నత స్థాయి సమావేశంలో 23 కేసులు నమోదయ్యాయని 50 శాతం సర్వే పూర్తయిందని సమాచారం ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే ఆక్షేపనం వ్యక్తం చేశారు. వైద్యాధికారులు ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు మాత్రమే సమగ్రమైన నివేదిక వస్తుందని స్క్రీనింగ్ టెస్ట్ జరగకుండా రోగ నిర్ధారణ ఎలా జరుగుతుందంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రాథమిక స్థాయి నివేదికను బట్టి అంచనాకు రావడం సరైన విధానం కాదని పూర్తిస్థాయి నివేదిక రావడానికి ఐదు ఆరు రోజులు పడుతుందని ఈ లోపు తప్పుడు అంచనాలతో పక్కదారి పట్టకుండా చూడాలని మసిపూసి మారేడు కాయ చందంగా చేయవద్దని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.అయితే తూతూ మంత్రంగా క్యాన్సర్ పై సర్వే చేసి అధికారులు నివేదిక ఇవ్వడాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ససేమిరా అని బలభద్రపురంలో వ్యాపిస్తున్న క్యాన్సర్ పై నిగ్గు తేల్చాల్సిందే అంటూ తన నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం కోసం మడమ తిప్పకుండా సమస్య పరిష్కారానికి కృషి చేయడం పట్ల పట్టువదలని విక్రమార్కుడు నల్లమిల్లి అంటూ ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో పంచాంగం ఆవిష్కరణ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి లోని శాంతినగర్ లో గల భారత వికాస్ పరిషత్ శ్రీ వేద దార్మిక సేవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న భాగవత సప్తాహం లో భాగంగా శ్రీ సంపన్ముడుంబై వెంకటాచార్యులుచే గణించిన నూతన సంవత్సర శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. భక్తులందరికి పంచాంగాలు ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమం సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండపాక కృష్ణమాచార్య ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులు అస్తవధాని కులాశేఖరాచార్యులు, సముద్రాల వేణుగోపాల చార్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ సిహెచ్ హనుమంత రావు, వివి నగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, సాధన నర్సింహా చార్యులు, సిహెచ్ కృష్ణమాచార్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 72వ ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిద్దాం అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతమా!!

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల ఉద్ఘాటన



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 23 బంట్వారం:** ప్రగతిశీల మహిళా సంఘం పవర్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను వ్యతిరేకిస్తూ సుందరయ్య విజ్ఞాన కేంద్రం, షోయబ్ హాల్ లో, ఆదివారం రోజు ఈ రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పవర్ జాతీయ నాయకురాలు వి. సంధ్య మాట్లాడుతూ 'మిస్ వరల్డ్ ' ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదులో మే నెలలో జరపనున్నట్లు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు ప్రకటించారు .మే 7 న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం మే 31న గ్రాండ్ ఫినాలేతో ముగుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ వేడుకలు జరగడం సంతోషదాయకమని తెలంగాణ కళా సంస్కృతులు ప్రపంచానికి తెలియడానికి ఇది ఒక అవకాశమని మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక వారసత్వ, యువ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి స్మిత సబర్వాల్ తో కలిసి ప్రకటించడాన్ని మహిళలందరూ వ్యతిరేకించాలని, పోటీలు జరగకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో 1996 లో బెంగళూరులో ,2024 లో ముంబై లో ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించారు. భారత్లో ఈ పోటీలు జరగడం ఇది మూడోసారి. హైదరాబాదుకు ఉన్న చారిత్రక నేపథ్యం వల్లనే ఈ పోటీలకు వేదికగా ఎంపిక చేసినట్లు చెప్తున్నారు,ఇది తెలంగాణ పర్యాటక రంగానికి గొప్ప అవకాశమని తెలంగాణ ఆహారం ,ఆతిథ్యం ,పర్యాటకం, చేనేత వస్త్రాలు పెట్టుబడులు ఇలా అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధికి ఈ వేడుక ఒక అవకాశం అని స్మిత సబర్వాల్ చెప్పడం మహిళకు అవమానకరమని జాతీయ నాయకులు జి. ఝాన్సీ అన్నారు. తెలంగాణ ప్రతిష్టను ఇనుమడింప చేయడానికి అనేక మార్గాలు ఉండగా మహిళలకు అవమానకరమైన అందాల పోటీలను ఎంచుకోడం సిగ్గుచేటని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ అన్నారు. స్త్రీల శరీరాలను ప్రదర్శన వస్తువుగా మార్చి సామ్రాజ్యవాద మార్కెట్ కు ప్రయోజనాలు చేకూర్చే ఈ పోటీలకు హైదరాబాదు వేదిక కావడం అందరూ వ్యతిరేకించవల్సిన విషయం అని రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ అన్నారు. అనంతరం ఈ సమావేశంలో ఐద్వా అధ్యక్షులు అరుణ జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి, రచయిత్రులు కమల, బండారు విజయ, చైతన్య మహిళా సంఘం నాయకులు జయ, శ్రీదేవి తదితర మహిళా సంఘాల నేతలు పాల్గొని పోటీలను నిలిపివేసేంత వరకు ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు. ఇంకా,ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు శాంత, యశోద, శివాని, వర్షా భార్గవి, అంబిక, ఇప్టు అనురాధ, జర్నలిస్టు సజయ, వసుంధర తదితరులు మాట్లాడుతూ పోటీలను అడ్డుకుందామని, అందుకోసం ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలనీ తెలియజేశారు. చివరగా, విద్యార్థి, యువజన, సాంస్కృతిక సంఘాలతో, కలిసివచ్చే అన్ని ప్రజాసంఘాలతో "మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక" ను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని సమావేశంలో తీర్మానించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా మహిళల ఆత్మగౌరావాన్ని దెబ్బతీసేరకంగా తెలంగాణ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా అడ్డుకుంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘాల నాయకులు ధృడంగా ప్రకటించారు.

## నందిగామ మదీనా మసీద్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



**నందిగామ:** హిందూ ముస్లిం సోదరభావానికి ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలోని మదీనా మసీద్‌లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోరె మియా గారి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కాట శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షలు విరమించి, వారికి స్వయంగా భోజనం వడ్డించారు. రంజాన్ నెల ప్రేమ, సహనం, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర సందర్భాన్ని సామాజిక ఐక్యతకు దోహదపడేలా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.





## మహనీయుల జయంతిలను ఘనంగా జయప్రదం చేయాలి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 23:** ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల పూలే-అంబేద్కర్ గారి జయంతిలను జయప్రదం చేయాలని, నారాయణఖేడ్ లో ఆదివారం రోజున వివిధ ప్రజా సంఘాల, సామాజిక సంఘాల నాయకులు కాన్సిరాం, కొఠారి నరసింహులు, భీమ్సేన,పండారి, యస్, నర్సింలు, రమేష్,జంబల్ సంతోష్, మహిపాల్, రఘు, గణపతి, ప్రశాంత్, ఏక్నాథ్,విజయ్,తదితరులు స్థానిక అంబేద్కర్ భవన్లో సమావేశమై తెలిపినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటో తేదీన స్థానిక అంబేద్కర్ భవన్లో జయంతుల సందర్భంగ అన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, బైక్ ర్యాలీ మరియు సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి అన్ని ప్రజాసంఘాల నాయకులు యువకులు, మేధావులు, ఉపాధ్యాయులు ,పెద్ద ఎత్తున వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

## ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్నా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 23:** నారాయణఖేడ్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం గ్రామ ఆప్తుడు వెంకట్ రావు కుమరుడు ఎంగేజ్మెంట్ లో పాల్గొన్నా డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ముందుగా నూతన వరుడికి ఆశీర్వదించి వెంకట్రావ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు చందర్ రావు. సుధాకర్. మాజీ ఉపసర్పంచ్ రవి. ఆకాష్ యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు. మహేష్. కాశినాథ్. విశ్వనాథ్. జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జిల్లా సన్నాహక సమావేశంలో పాల్గొన్నా ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 23:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈరోజు జై బాపు జై భీమ్ జై సంవిధానం అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జిల్లా సన్నాహక సమావేశం లో పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు టీజీఐఐసి ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి నిలం మదు ముదిరాజ్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్,శివసేన రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్,మెట్టు సాయి కుమార్ ఫిషరిష్ కార్పొరేషన్ ఛైర్మెన్, తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 24 మార్చి 2025



## ఐపీఎల్ బెట్టింగ్లపై కఠినంగా చర్యలు ఉంటాయని ఎస్ఐ శ్రీశైలం యాదవ్



వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 23 బంట్వారం: ఐపీఎల్ బెట్టింగ్ ఆడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని , ఆదివారం రోజు ఆయన మా ప్రతినిధితో మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువకులు వ్యాపారస్తులు బెట్టింగ్లకు పాల్పడ్డారని ఆయన అన్నారు,ఎవరైనా ఐపీఎల్ లకు ఆన్లైన్లో గాని వివిధ యాప్ లో గాని ఐపిఎల్ బెట్టింగ్లు పెడితే తప్పనిసరి చర్యలు తప్పయని ఆయన అన్నారు మండల కేంద్రంలో టాస్ పోలీసులు, మరియు ఇంటలిజెంట్ పోలీసులు ,ఎస్బిఐ పోలీసులు ఉంటారని , వాళ్లు 24 గంటలు తిరుగుతూ ఉంటారని కావున యువకులు ఎవరైనా ఐపీఎల్ పై బెట్టింగ్ లకు పాల్పడ్డాలంటే మక్తిలో ఉన్న పోలీసులు పట్టుకొని ఫిర్యాదు చేస్తారని ఆయన అన్నారు ఆన్లైన్లో గేమ్స్ ఆడి మోసపోవద్దు తమ. తల్లిదండ్రులు తమ పిల్లలను. ఆన్లైన్లోకి గాని సెల్ ఫోన్ లకు చాలా దూరంగా ఉంచాలని, ఈ మధ్యకాలంలో ఆన్లైన్లో గేమ్ ఆడుతూ యువకులు చాలా డబ్బు పోగొట్టుకుంటున్నారు , కావున ఆన్లైన్ గేమ్లపై, ఎవరైనా బెట్టింగ్ ఆడితే వాళ్లకు నష్టాలే గాని, లాభం ఏదీ లేదు అని ఎస్ ఐ తెలిపారు, ఆన్లైన్లో బెట్టింగ్లు పెడితే, ఆన్లైన్లో పెట్టిన యాప్ యజమానికే తప్ప, మిగతా వానికి లాభం లేదు ఆ యాప్ లో పడి మోసపోవద్దు యువకులు, వ్యాపారస్తులు మరియు, మండల్ లో అవర్నెస్ ప్రోగ్రాం ఈ మధ్యకాలంలో ఏర్పాటు చేస్తామని ,ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పిల్లలు మరియు ప్రతి ఒక్కరు హాజరు కావాలి, ఆన్లైన్ గేమ్ మరియు సైబర్ నేరగాలని నుంచి ఎలా తప్పించుకోవాలని, ప్రతి ఒక్కళ్ళు దృష్టికి తెలవాలని ఏ యువకుడు గాని ఆన్లైన్లో గాని సైబర్ నేరగాళ్ల వల్ల చిక్కకూడదని, ప్రతి ఒక్క యువకులు ఆన్లైన్ కు బెట్టింగ్లకు చాలా దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు,

## శిల్పా బృందావన్ కాలనీలో ఘనంగా కోదండ రాములవారి బ్రహ్మోత్సవాలు...

**- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శిల్పా బృందావనం కాలనీ లోని శ్రీ కోదండ రాములవారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవ వేడుకలలో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే కృష్ణారావును ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, మాజీ కార్పొరేటర్ రంగా రావు, ఆలయ అధ్యక్షులు వెరపనేని సుబ్రమణ్యం, ఆలయ కమిటీ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి..

**- ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గాండ్ల సంగమేశ్వర్..**

**తెలుగు వెలుగు న్యూస్/పెద్ద శంకరంపేట్ మార్చి 23:** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తిని రగిలించి ఉరికంబం ఎక్కిన భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలని ముదిరాజ్ సంఘం నాయకులు గాండ్ల సంగమేశ్వర్ డిమాండ్ చేశారు.. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పించారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించాలన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భగత్ సింగ్ సుక్దేవ్ రాజ్ గురు ప్రాణత్యాగం నేటి యువతకు స్ఫూర్తి అని అన్నారు ఈ కార్యక్రమం లో వివిధ కుల సంఘాల నాయకులు వల్లబోయిన మాణిక్యం.. నాందేడ్ వివేక్..దాసు.చాకలి రాములు.. బుగ్గల రాములు పాల్గొన్నారు.



# బస్తిబాట కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కుకట్పల్లిలో సుడిగాలి పర్యటన...

**● వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి స్థానిక సమస్యలను తెలుసుకున్న ఈటెల రాజేందర్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బస్తీబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం కూకట్ పల్లీ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ లలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నియోజకవర్గ బిజెపి నాయకులుతో కలిసి విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకోవడానికి కూకట్పల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ అధ్యక్షతన బాలనగర్ డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బాలనగర్ డివిజన్ శ్రీశ్రీ నగర్, ఇందిరా నగర్, రాజీవ్ గాంధీ నగర్ వాసులు చాలా వరకు ప్రజలు కొత్త రేషన్ కార్డులు ఇంకా మంజూరు చేయలేదని, ఇందిరమ్మ ఇల్లు ఇంతవరకు కేటాయించలేదని ఆలస్యం చేస్తున్నారని తెలియజేశారు. బాలాజీ నగర్ ,కెపిహెచ్బి డివిజన్ లలోని పలు పార్కులను సందర్శించగా కాలనీలోని పార్కుల నిర్వహణ సరిగ్గా లేదని, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవట్లేదని, కాలనీవాసులు ఎంపీకి తెలియజేశారు. తదనంతరం రాజేందర్ వన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ క్లబ్ హౌస్ లో జిమ్ సెంటర్ ను ప్రారంభించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ సభ్యులు ఎంపీ దృష్టికి ఫిర్యాదుల రూపంలో తీసుకువచ్చారు. కాగ



ఇంతకుముందు ప్రహరీ గోడ నిర్మాణంలో పలు అంశాలపై బిల్డర్ తో తలెత్తిన సమస్యలను ఈటల రాజేందర్ వడ్డేపల్లి రాజేశ్వరరావు దృష్టికి తీసుకురాగా వారు జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించమని ఆదేశించి పరిష్కరించినందుకు వన్ సిటీ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ బాలనగర్ డివిజన్ చేరుకోగానే జాతీయ రహదారిపై ఉన్న మహనీయులు అంబేద్కర్ ,బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీగా, రాజు కాలనీ, శివాజీ చౌక్, సాయి నగర్ మరియు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అంజయ్య నగర్ వీర అభయాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రజలు ఇచ్చినటువంటి ఫిర్యాదులను ఎంపీ స్వీకరించి నా దృష్టికి వచ్చిన సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,





రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శంకర్ రెడ్డి, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు వివిధ మోర్చల నాయకులు కార్యకర్తలు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక ఘట్టం...

**● ఏ ముఖ్యమంత్రి సాధ్యంకాన్ని నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి తీసుకున్నారు... ● బడుగు బలహీన వర్గాలను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీయే... ● బిజెపి, బీఆర్ఎస్ దొందు దొందే... ● చీకట్లో అలై బలై పగట్లో తిట్ల వర్షం ఆ పార్టీల నిజ స్వరూపం... ● ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం... ● మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్పల్లి ఇన్చార్జి బండి రమేష్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ పార్టీ చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర తిరగ రాశరని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ ఎస్సీ బిల్లుల ఆమోదాన్ని హర్షిస్తూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవరావు, కొమ్ము బాబు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర





అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి తీసుకొని నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి తీసుకొని చేసి చూపించా రణిచెప్పారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలో రెండు రెండేనని, పగలు తిట్ల వర్షం కురిపిస్తూనే చీకట్లో అలైబలై చేసుకుంటారని ఎద్దేవా చేశారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి కూకట్పల్లి నియోజకవర్గం తరపున వర్గాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తోనే సామాన్య ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఓబీసీ సెల్ కన్వీనర్ తూము వినయ్ కుమార్, తూము మనోజ్ కుమార్, సాధు ప్రతాపరెడ్డి, గూడెపు నాగరాజు, జి.వి.ఆర్, హాసీతోచర్, , తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, పుష్ప రెడ్డి, పనింద్ర, ప్రకాష్, సంతోష్, శంకర్, శివ చౌదరి, పొడుగు అప్పారావు, బండి సుధా, పొన్నం రజిత, మారుతి, జోజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు...

**● హెచ్ఎంటి హిల్స్ కెపిహెచ్బి కాలనీలో వృద్ధులకు అల్పాహారం మంచినీళ్ల ప్యాకెట్ల పంపిణీ...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్, కేపిహెచ్బి కాలనీలోని వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు, ఉదయం పూట అల్పాహారం, మంచినీళ్లు ప్యాకెట్లు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ వృద్ధులందరికీ మనశ్శాంతిని, ఆరోగ్యాన్ని, సంపూర్ణ ఆనందాన్ని సదా ఇవ్వాలని, ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్చార్జిలు అరవింద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.





## మూసాపేట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఈటెల రాజేందర్, వడ్డేపల్లి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు రావులు ఆదివారం మూసాపేట్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఎక్కల్ దేవ్ కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ ఆర్కె ఎల్లేష్ యాదవ్ లా ఆహ్వానం మేరకు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని,శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దివ్య దివ్యదర్శనమును చేసుకుని స్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులైనారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి,నియోజవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లాపై విశ్వాసం ఉంచాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"
- రంజన్ ఇఫ్తార్ వేడుకలు హాజరైన ఎమ్మెల్యే తదితర ప్రముఖులు
- ప్రముఖ రియాల్టర్ సయ్యద్ ఇబ్రహీం, జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్




**షాద్ నగర్:** రంజాన్ మాసం మనలో సోదర భావాన్ని పెంపొందించే విధంగా,చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లా పై విశ్వాసం ఉంచాలని ఇఫ్తార్ విందులు సర్వమత సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్యారడైజ్ కాలనీలో సయ్యద్ హుస్సేని మస్జిద్ లో ప్రముఖ రియాల్టర్ సయ్యద్ ఇబ్రహీం, జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందులో సయ్యద్ ఇబ్రహీం కు ఎమ్మెల్యే శంకర్ ఖర్జూర పండ్లు తినిపించారు. అదేవిధంగా పలువురు మైనార్టీ నేతలు ప్రముఖులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమం అని కొనియాడారు. మరో వ్యాపార వేత్త జాకీర్ హుస్సేన్ ను ఎమ్మెల్యే శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత సయ్యద్ ఇబ్రహీం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ నేతలు కృష్ణారెడ్డి సయ్యద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, అన్వర్ బాలరాజ్ గౌడ్ చంద్రశేఖర్ సత్యనారాయణ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాయికల్ శ్రీనివాస్ సయ్యద్ ఖదీర్ ముబారక్ అలీ ఖాన్,, కృష్ణ కె కె కృష్ణ,శేఖర్,లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే..

- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



**జిల్లేడు చౌదరి గూడెం:** ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరం లక్ష్మీదేవి రిజర్వాయర్ కోసం అనునిత్యం పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని, ప్రతిపక్ష పార్టీ హోదాలో పోరాడి అధికారం చేతికి వచ్చాక లక్ష్మీదేవిపల్లిని సాధించుకుని ముందడుగు వేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం లాల్పహాడ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మారం శివారులో లక్ష్మీదేవి రిజర్వాయర్ విషయంలో కొంత గ్రామాలకు ఇబ్బందులు తలెత్తిన వారికి అండగా నిలబడుతూ రిజర్వాయర్ నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం జరిగితే షాద్నగర్ నియోజకవర్గం తో పాటు ఉమ్మడి రంగారెడ్డి పాలమూరు జిల్లాలకు సైతం తాగు సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుల అనుసంధానంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయడానికి ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు అందరం రాష్ట్ర నాయకత్వానికి విన్నవిస్తున్నట్లు తెలిపారు. ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పార్లమెంటు ఇన్చార్జి చాలా వంశీ చందర్ రెడ్డి లాంటి వారందరూ పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకంల విషయంలో ఎంతో అనుభవంతో రాష్ట్ర నాయకత్వానికి సమాచారం అందిస్తున్నారని గతంలో ఎన్నో పర్యాయాలు ఉద్యమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. చౌదర్ గూడా మండలంలో ఎక్కడ నష్టం వాటిల్లకుండా రిజర్వాయర్ ను నిర్మిస్తామని అన్నారు. అదేవిధంగా ఉమ్మడి కొందుర్గు మండల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు 250 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మండలంలో స్పోర్ట్స్ స్టేడియం ఇండస్ట్రియల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు భూమి సేకరణ జరిగిన వెంటనే కాలుష్యరాహిత ప్రాజెక్టులను తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు దీనికి ప్రజలందరూ కార్యకర్తలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఇన్నాళ్లు వేచిన మా కళ్లు.. ఇచ్చేను కర్పూర హారతులు..!

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అడుగడుగునా నీరాజనాలు
- భళా శంకర అందుకో వందనాలు
- ఆకాశాన్నంటిన "లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్" సంబరాలు
- చౌదరి గూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు భారీ సన్మానం



**జిల్లేడు చౌదరి గూడెం:**కదలిన కాంగ్రెస్ దండు – శంకరన్న పై అభిమానం మెండు..లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం ఇన్నాళ్లు వేచిన మా కళ్ళు ఇప్పుడు ఇస్తున్నాయి నీకు హారతులు.. అందుకో శంకరా.. భళా శంకరా.. ఈరోజు కావాలి మన జాతర.. ఇన్నాళ్ళ సమస్యకు పాతర అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, మహిళలు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు భారీ స్వాగత సత్కారాలు ఏర్పాటు చేశారు. కనివిని ఎరుగని రీతిలో ఎమ్మెల్యేకు అడుగడుగున నీరాజనాలు పలుకుతూ స్వాగతం చెప్పారు. పూల వర్షాన్ని తమ అభిమానంతో కురిపించి ఎమ్మెల్యేను ఉక్కిరిబిక్కిరి చేశారు. ఇదంతా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం చౌదరి గూడెం మండలంలో చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలోని లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో స్థానికుల సంబరాలు అంబరాన్ని తాకాయి. గత పదేళ్ళ టిఆర్ఎస్ పాలకుల నిర్వాకానికి చమరగీతం పాడిన ఎమ్మెల్యే శంకరుడి కృషికి ఇన్నాళ్లు వేచిన కళ్ళు హారతులు పట్టాయి. ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మండల పార్టీ అధ్యక్షుడు చలివేంద్ర పల్లి రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు మహిళలు ఇతర విభాగాల కార్యకర్తలు ఘన స్వాగతం పలికిన తీరు అద్వితీయం.. !

# లక్ష్మీదేవి పల్లి రిజర్వార్‌పై.. కేసిఆర్‌వి పదేళ్ళలో.. వంద అబద్దాలు..

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- కాంగ్రెస్ హయాంలో లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును నిర్మించి తీరుతాం
- ఉమ్మడి కొందుర్గు మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వాగ్దానం
- ఎలికట్ట నుంచి లాల్పహాడ్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు కృషి
- లాల్ పహాడ్ వద్ద కాంగ్రెస్ అభినందన సభలో ఎమ్మెల్యే శంకర్




**జిల్లేడు చౌదరిగూడెం:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కడ సమావేశం జరిగిన కేసీఆర్ మైకు పట్టుకొని మొదటగా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మించి తీరుతామని పదేళ్లలో 100సార్లు మాటిచ్చిన కనీసం కట్టేడు మట్టి తీయలేదని ప్రాజెక్టు దిశగా అడుగులు వేయలేదు అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దుయ్యబట్టారు. ఆదివారం జిల్లేడు చౌదరిగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ ఎస్సీ రిజర్వేషన్లు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం తొలి అడుగులు పడిన నేపథ్యంలో లాల్పహాడ్ లో ఏర్పాటుచేసిన అభినందన సభకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లాల్పహాడ్ లోని ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాలో ఎన్నో రకాలుగా పోరాట కార్యక్రమాలు నిరసన దీక్షలు చేపట్టిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. పదేళ్ల కాలంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్మీదేవిపల్లిపై ఇచ్చిన వాగ్దానాలన్నీ నీటి మూటలుగా మిగిలాయ్ అన్నారు. ప్రతిపక్ష హోదాలు లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణ స్థలంలో ఆందోళన కార్యక్రమం చేపట్టిన సందర్భం ఉందని, అప్పటి సీఎల్పీ లీడర్ నేటి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సైతం పాదయాత్ర లో భాగంగా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణ స్థలంలో దీక్ష చేపట్టిన సందర్భం ఉందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డగా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ఏర్పాటు అయితే ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం పలు సందర్భాల్లో గలమెత్తిన చరిత్ర ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ లాగా మాటిచ్చి తప్పదని చెప్పిన వాగ్దానాలన్నింటినీ పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అప్పట్లో రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం పరిపాలిస్తే షాద్నగర్లో సైతం కుటుంబ పాలన కొనసాగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రతిపక్ష హోదాలో ఎన్ని ఇబ్బందులు పెట్టాలని గురిచేసిన ఎన్ని అవాకులు, చవాకులు చేసిన వాటన్నింటిని నిలదొక్కుకొని మీ అందరి ఆదరాభిమానాలతో నేడు ఎమ్మెల్యేగా మీ ముందు నిలబడ్డానని అన్నారు. మీరెవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు భయపడాల్సిన పని అంతకన్నా లేదు. మీరు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధిని మీ ముందు ఉంచుతానని అన్నారు. దేవి పల్లి ప్రాజెక్టు విషయమై అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలతో కలిసి మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు. **ముఖ్యమంత్రి..కార్యకర్తలే శిరోధార్యం** ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు నన్ను ఎంతోమంది ఇబ్బందులు పెట్టాలని చూసిన వారి పప్పులు ఉడకనివ్వలేదని నేడు మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొందిననని.. నేను ఎవరికీ భయపడాలని కేవలం నన్ను వెన్నంటి నడిపించిన కార్యకర్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి మాత్రమే భయపడతానని మిగతా ఎవరికి భయపడేది లేదంటూ పేర్కొన్నారు. **చౌదరిగూడెం అభివృద్ధికి వాగ్దానాలు** జిల్లేడు చౌదరిగుడా మండలాన్ని కేవలం కాగితాల్లో మాత్రమే ప్రకటించారని ఒక సొంత కార్యాలయం కూడా నిర్మించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాటలు చెప్తే అభివృద్ధి కాదని నిధులు తీసుకొస్తేనే అభివృద్ధి జరుగుతుందంటూ పేర్కొన్నారు. చౌదర్ గూడా మండలానికి ఇదివరకు ఎంపీడీవో భవనానికి భూమి పూజ చేశామని అన్నారు. మౌళిక వసతుల కల్పనకు ఆమెత్యం కృషి చేస్తామన్నారు. లాల్పహాడ్ నుంచి వరకు నాలుగు లైన్ల రోడ్డుకు అతి త్వరలో నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడానికి పార్టీ నాయకులు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలు అందరికీ అండగా నిలబడతానని కొన్ని సందర్భాల్లో బిజీ షెడ్యూల్లో కారణంగా కొందరికి అందుబాటులో లేకపోయింది వాస్తవమేనని పార్టీ కార్యకర్తల అభివృద్ధికి అనునిత్యం కృషి చేయడానికి ముందుంటానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లెడు చౌదరి గూడెం అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు, కొందుర్గు అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత, బీసీ సెల్ తాలుకా అధ్యక్షులు జాకారం చంద్రశేఖర్, దామోదర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆంజనేయులు, వెంకట నరసింహారెడ్డి, శశిధర్, సత్యనారాయణ రెడ్డి, తూపల్లి రామచంద్రయ్య, మాజీ సర్పంచులు ఎదిర బాలరాజ్, కాసులబాద్ గోపాల్, చెగిరెడ్డి ఘనపూర్ శివమౌళి, గాలిగూడం యాదయ్య, నాయకులు చంద్రబాబు గౌడ్, ఎజస్ అలీ, రాజేష్, చందు నాయక్, కుమార్, ఆయాగ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

- రంగారెడ్డి జిల్లా బీజేపీ రూరల్ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్
- జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన చెట్ల వెంకటేష్ తదితరులు

**రంగారెడ్డి జిల్లా:** రంగారెడ్డి జిల్లా బీజేపీ రూరల్ అధ్యక్షుడుగా ఎన్నికైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నీ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన షాద్ నగర్ బీజేపీ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్, లీగల్ సెల్ నాయకులు కాసోజు శివ ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రంగరెడ్డి జిల్లాలో జరగబోయే ప్రతి ఎన్నికలలో బీజేపీ అభ్యర్థిలు విజయం సాధించాలని కోరారు. ప్రతి కార్యకర్త ఒక్క సైనికుడిలా పని చేసి భారతీయ జనతా పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మురళీధర్ రెడ్డి, కిరణ్ గౌడ్ ,శేఖర్ గౌడ్ ,కటికల రాజు,రాఘవేందర్,శ్రీనాథ్,రాజు,అజయ్,మనోహర్,కందివనం అజయ్ ,శేఖర్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





షాద్ నగర్ ఇఫ్తార్ విందులో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ ను ఆప్యాయంగా పలకరించి ప్రేమగా హత్తుకుంటున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..




హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన వన్ నేషన్-వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని స్థానిక ప్రజలకు ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించే ప్రయత్నం చైయడం జరిగింది.ఇందులో భాగంగా ఈ యొక్క వన్ నేషన్-వన్ ఎలక్షన్ కార్యక్రమంపై ప్రజల నుండి మంచి స్పందన లభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు జితేందర్ గారు, కార్యక్రమ నిర్వహకులు మాజీ కౌన్సిలర్ రమణయ్య గారు, సత్యనారాయణ గారు, శ్రీనివాస్ గారు, నవీన్ గారు,రాంచెందర్ గారు, వెంకటేశ్వర్లు గారు,బలరాజ్ గారు,వినయ్ గారు, రాము గారు,కిష్టయ్య గారు, పంతులు గారు మరియు తదితరులు పాల్గొన్నారు

# CGR ప్రోగ్రాం షెడ్యూల్



బొంతపల్లి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలలో రేపు ఉదయం 07:00 గంటలకు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు హాజరు కాగలరు.

# రెండు కోట్లతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**రేగొండ, మార్చి 23:** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో ఈరోజు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు రెండు కోట్ల తో శంకుస్థాపన చేసి అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రాంగణంలో కా కేజీలు. టాయిలెట్స్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో NSR సంస్థల అధినేత సంపత్ రావు. భూపాలపల్లి మార్కెట్ చైర్మన్ గుంటోజు కిష్టయ్య. ఇప్ప కాయల నరసయ్య. కోలేపాక సాంబయ్య. కనకం రమేష్. కోసరి నరేందర్. మేకల మైస బిక్షపతి.బొడిగ భాస్కర్. వీరబ్రహ్మం. వావిలాల రమేష్. యూత్ అధ్యక్షులు కోయిల క్రాంతి. ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభం చేసిన బిజెపి నాయకులు

**గంగాధర, మార్చి 23):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామం లో 2నెలల క్రితం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు గ్రామం లోని ఎల్లమ్మ టెంపుల్ ను సందర్శించినప్పుడు టెంపుల్ వరకు రోడ్డు కావాలని సంజయ్ అన్నని గ్రామస్తులు కోరగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం 20లక్షల నిధులు విడుదల చేసి ఈ రోజు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగింది. ఈ రోడ్డు పనులు పరిశీలించడానికి బిజెపి నాయకులు వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామానుజం అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్ మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ మాజీ మండల అధ్యక్షుడు కోలా అశోక్ మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు మండల దళిత మోర్చా అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్ గాలిపెల్లి శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన నాయకులు



**గంగాధర మార్చి 23 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి కొడిమ్యాల మండలంలో ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొడిమ్యాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసిన నాయకులు ఇట్టి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి నాగయ్య**



**ఓదెల: మార్చి 23 :** గ్రామపంచాయతీ కార్మికులకు గత ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘము సిఐటియు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి నాగయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు పరి శుభ్రంగా, సస్యశ్యామలంగా ఉన్నాయంటే గ్రామ పంచాయతీ కార్మికులు నిరంతరం శ్రమిస్తుంటే సాక్షాత్తు ముఖ్యమంత్రి జనవరి నెల నుండి పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు చెల్లిస్తామని చెప్పిన అమలు కాలేని పరిస్థితి ఉందని అన్నారు. పంచాయతీ కార్మికుల జీవితాలు చాలా దుర్భరంగా మారిందని, ఈనెల 25వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్నివిజయవంతం చేయగలరనిఓప్రకటనలో తెలిపారు.

## పెద్దమ్మ తల్లికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రత్యేక పూజలు...





**తిమ్మాపూర్,మార్చి23:** తిమ్మాపూర్ మండల కేంద్రంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి బోనాల జాతరలో ఆదివారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణ, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, నందగిరి రవీంద్ర చారి, కాలువ మల్లేశం,కొత్త తిరుపతిరెడ్డి, కొండలరావు,బుదారపు శ్రీనివాస్, పోలు రాము, ఎల్లారెడ్డి, రమేష్, తమ్మన వేణి రమేష్ కుమార్ యాదవ్, బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు..

**కరీంనగర్ టౌన్ మార్చి 23:** షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లో షాహిద్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, 23ఏళ్లకే బ్రిటిష్ పాలకులను ఎదిరించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భగత్ సింగ్ ను ఉరితీశారని అన్నారు. కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఎం.కె ముతహర్, ఎ.రాజు, సీనియర్ జేఏసీ నాయకులు కోటేశ్వరరావు, రవీందర్ రెడ్డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ రాజ్ గురు సుకదేవ్ విప్లవ వీరుల ఆశయాలను నేటితరం యువత ముందుకు తీసుకెళ్లాలి

**● సిపిఎం కూకట్పల్లి మండల కమిటీ**

కూకట్పల్లి: సిపిఎం కూకట్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ రాజ గురు సుఖదేవ్ విప్లవ వీరుల 94వ వర్ధంతి సందర్భంగా సిపిఎం రాఘవేంద్ర నగర్ కాల ని శాఖ ఆధ్వర్యంలో రాఘవేంద్ర బస్తిలో ఘనంగా వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది మరియు హైదర్ నగర్ శాఖ ఆధ్వర్యంలో హెచ్ఎంటి హీల్స్ ఎల్.డి ప్రసాద్ గారి ఇంటి వద్ద మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం కుకట్పల్లి అడ్డా ఆధ్వర్యంలో కూకట్పల్లి బస్టాండ్ వద్ద ఎల్లమ్మ బండ హనుమాన్ నగర్ శాఖ లా ఆధ్వర్యంలో ఎల్లమ్మ బండ చౌరస్తాలో పలుచోట్ల భగత్ సింగ్ రాజగురుసుగ్దేవుల విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్ కూకట్ పల్లి శాఖ కార్యదర్శి పి ధర్మారావు రాఘవేంద్ర నగర్ శాఖ కార్యదర్శి ఎం నరసింహ హైదర్ నగర్ శాఖ కార్యదర్శివీ. శివప్రసాద్ కెపిహెచ్బి శాఖ కార్యదర్శి కే కృష్ణ నాయక్ సిపిఎం సీనియర్ నాయకులు భీమేశ్వరరావు బాబురావు ఉమారాణి సత్తయ్య నాగేశ్వరావు వీరయ్య ఎల్.డి.ప్రసాద్పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుగ్దేవుల పేర్లు తలుసుకోగానే భారతీయులలో సాహస స్ఫూర్తి కదలాడుతుందని ఒక దశలోనైతే భగత్ సింగ్ పేరు ప్రఖ్యాతలు మహాత్మా గాంధీని కూడా మించిపోయాయని ఎప్పటికీ మరుపురాని స్ఫూర్తిగా నిలిచిపోవడం భగత్ సింగ్ ప్రత్యేకత అని అన్నారు1906సెప్టెంబర్ 2న జన్మించిన భగత్ సింగ్ జీవిత రాజకీయ విశిష్టతలను విశ్లే శిస్తూ అనేక పుస్తకాలు ఎంతోమంది మేధావులు రాశారని ఆయన జీవిత చరిత్ర చదువుతుంటే ఎంతో ప్రేరణ లభిస్తుందని అన్నారు అంతేకాక పోరాట స్ఫూర్తినిస్తుందని అన్నారు భగత్ సింగ్ తన చిన్నతనం నుండే తన కుటుంబ సభ్యులందరూ కూడా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారని ఆ స్ఫూర్తిని పొందిన భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం పరితపించాడని అన్నారు జలియన్వాలాబాగ్ ఘటనను చూసి



అక్కడ నేల రక్తంతో తడిసిన మట్టిని ఒక సీసాలో తీసుకువచ్చికొని తన బెడ్ రూమ్లో పెట్టుకున్నాడని రోజు ఉదయం లేవగానే ఆ రక్తం మట్టిని చూసి మరింత కసిని పెంచుకొని ఈ దేశంలో నుండి బ్రిటిష్ వాళ్ళు వెళ్లే విధంగా ఉద్యమాలు నడపాలని భావించాడు బి ఎ చదువుతూ మధ్యలోనే చదువును ఆపేశాడు పెళ్లికి బలవంతం చేస్తే ఇది పెళ్లికి సమయం కాదు దేశమాత నన్ను పిలుస్తుంది అని జవాబు చెప్పాడు అని అన్నారు గాంధీజీ చేసిన చౌరా చౌరీ ఉద్యమం ఉపసంహరించుకున్నాక యువతలో తీవ్ర ఆగ్రహం పెళ్ళు బికిందని అన్నారు దీంతో యువత తీవ్రవాదం వైపు మొగ్గారని కానీ భగత్ సింగ్ తాను ఎప్పుడు టెర్రరిస్టును కాను అని ఆయన గట్టిగా వివరించాడని అన్నారు వ్యక్తిగత అవునా త్యం మరింత గొప్పది ఊరి కొయ్య కళ్ళ ముందు వేలాడుతున్న వారు చలించలేదని తన తండ్రి తనకు క్షమాభిక్ష కోసం ప్రయత్నించాడని తెలిసిన జీవితం నా ఆశల కన్నా విలువైనది కాదు అని ఆగ్రహం ఆవేదన కలగలిపి చెప్పాడని అన్నారు దోపిడి శక్తులు ఏ రూపంలో పెత్తనం చేస్తున్న ఆ స్వాతంత్రం సంపూర్ణం కాదన్నాడు జీవించాలని కాంక్ష చాలా సహజమైనది అయినా నేను ఏవో ఆంక్షలు మధ్య ఖైదీగా బతకాలనుకోవడం లేదు భారత విప్లవద్యమానికి నా పేరు ఒక ప్రత్యేక%శీ%గా మారిందని మరింత కాలం ఉంటే నా లక్ష్య సాధనకు ఇంకా కృషి చేయగలిగే



వాడినని ఒక డైరీలో రాసుకున్నారనిఅన్నారు చివరి రోజున తలారి వచ్చి సిక్కుల పవిత్ర గ్రంథం గురు గ్రంథం సాయబ్ ఇస్తే వద్దని సున్నితంగా తిరస్కరించాడని కులం మతం ప్రాంతం మూఢనమ్మకాలను విశ్వాసాలను వ్యతిరేకించాడని నేడు మోడీ బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని ముందుకు తీసుకొస్తుందని దాని వ్యతిరేకించాలని అన్నారు భగత్ సింగ్ లెనిన్ విప్లవ జీవితం చదివి ఉరిశిక్షకు సిద్ధమయ్యాడని విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాలు మధ్య భగత్ సింగ్ రాజ్ గురుదేవులు 1931 మార్చి 23న వురికాంబం ఎక్కారాని అన్నారు కావున నేటి తరం యువత వారి చరిత్రను తెలుసుకొని స్ఫూర్తి పొంది వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. శాంతమ్మ అలివేల కురుమూర్తి శేఖర్ కుమారి రమేష్ విజయ్ భారతమ్మ కృష్ణారావు చలపతి పోలయ్య రాములు తదితరులు పాల్గొన్నారుఇట్లు ఎం శంకర్ సిపిఎం కూకట్పల్లి మండల కార్యదర్శి.

# ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిద్దాం!

**● అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతమా!! ● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల ఉద్ఘాటన**

**హైదరాబాద్, మార్చి 23:** ప్రగతిశీల మహిళా సంఘం (POW) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను వ్యతిరేకిస్తూ సుందరయ్య విజ్ఞాన కేంద్రం, షోయబ్ హాల్ లో, మార్చి 23 ఉదయం రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా POW జాతీయ నాయకురాలు వి. సంధ్య మాట్లాడుతూ 'మిస్ వరల్డ్ ' ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదులో మే నెలలో జరపనున్నట్లు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు ప్రకటించారు .మే 7 న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం మే 31న గ్రాండ్ ఫినాలేతో ముగుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ వేడుకలు జరగడం సంతోషదాయకమని తెలంగాణ కళా సంస్కృతులు ప్రపంచానికి తెలియడానికి ఇది ఒక అవకాశమని మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక వారసత్వ, యువ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి స్మిత సబర్వాల్ తో కలిసి ప్రకటించడాన్ని మహిళలందరూ వ్యతిరేకించాలని, పోటీలు జరగకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో 1996 లో బెంగళూరులో ,2024 లో ముంబై లో ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించారు. భారత్లో ఈ పోటీలు జరగడం ఇది మూడోసారి. హైదరాబాదుకు ఉన్న



చారిత్రక నేపథ్యం వల్లనే ఈ పోటీలకు వేదికగా ఎంపిక చేసినట్లు చెప్తున్నారు . ఇది తెలంగాణ పర్యాటక రంగానికి గొప్ప అవకాశమని తెలంగాణ ఆహారం ,ఆతిథ్యం ,పర్యాటకం, చేనేత వస్త్రాలు పెట్టుబడులు ఇలా అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధికి ఈ వేడుక ఒక అవకాశం అని స్మిత సబర్వాల్ చెప్పడం మహిళకు అవమానకరమని జాతీయ నాయకులు జి. ఝాన్సీ అన్నారు. తెలంగాణ ప్రతిష్టను ఇనుమడింప చేయడానికి అనేక మార్గాలు ఉండగా మహిళలకు అవమానకరమైన అందాల పోటీలను ఎంచుకోడం సిగ్గుచేటని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ అన్నారు. స్త్రీల శరీరాలను ప్రదర్శన వస్తువుగా మార్చి సామ్రాజ్యవాద మార్కెట్ కు ప్రయోజనాలు చేకూర్చే ఈ పోటీలకు హైదరాబాదు వేదిక కావడం అందరూ వ్యతిరేకించవల్సిన విషయం అని రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ అన్నారు. అనంతరం ఈ సమావేశంలో ఐద్వా అధ్యక్షులు అరుణ జ్యోతి, nfiw రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి, రచయిత్రులు కమల, బండారు విజయ, చైతన్య మహిళా సంఘం నాయకులు జయ, శ్రీదేవి




తదితర మహిళా సంఘాల నేతలు పాల్గొని పోటీలను నిలిపివేసేంత వరకు ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు.ఇంకా, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు శాంత, యశోద, , శివాని, వర్షా భార్గవి, అంబిక, ఇష్ట అనురాధ, జర్నలిస్టు సజయ, వసుంధర తదితరులు మాట్లాడుతూ పోటీలను అడ్డుకుందామని, అందుకోసం ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలనీ తెలియజేశారు. చివరగా, విద్యార్థి, యువజన, సాంస్కృతిక సంఘాలతో, కలిసివచ్చే అన్ని ప్రజాసంఘాలతో "మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక" ను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని సమావేశంలో తీర్మానించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా మహిళల ఆత్మగౌరావాన్ని దెబ్బతీసేరకంగా తెలంగాణ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా అడ్డుకుంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘాల నాయకులు ధృడంగా ప్రకటించారు.

# తూనికల్లో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటా..

**● రైతులను మోసం చేస్తున్న కంపెనీ యాజమాన్యాలపై కేసులు నమోదు చేస్తాం**

**● పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి హామీతో రాస్తారోకో విరమింప చేసిన రైతులు**

**● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పరకాల, మార్చి 23 :** తూనికలు కొలతలతో రైతులను మోసం చేస్తున్న వే బ్రిడ్జి వారిపై చర్యలు తీసుకొని, నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పర్యటన ముగించుకొని హనుమకొండకు తిరిగి వస్తున్న క్రమంలో దామెర మండలం దుర్గంపేట గ్రామ శివారు సమీపంలోనీ జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ జరిగింది. దీంతో అదే రహదారి నుండి వస్తున్న ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న సీడ్ మొక్కజొన్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే జిల్లా కలెక్టర్, సంబంధిత రెవెన్యూ, పోలీసులు, తూనికలు, కొలతల శాఖ అధికారులతో మాట్లాడి, అధికారులను పిలిపించి,రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తప్పుడు తూనికలు కొలతలతో రైతులను మోసం చేస్తున్న వే బ్రిడ్జి కాంటాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం చేస్తున్న కంపెనీ



యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, సీడ్ మొక్కజొన్న రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.దీంతో స్థానిక రైతులు ఎంఎల్ఏ హామీ మేరకు రాస్తారోకో కార్యక్రమాన్ని విరమించారు.

## జగన్.. ఈ విషయం తెలుసుకో నారా లోకేష్



**అమరావతి** :ఏపీ మంత్రి నారా లోకేష్ వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అనుసరిం చాల్సిన అవసరం ఉందని తెలిపారు. తాము ఇదే విధానాన్ని అనుసరిస్తున్నామని నారా లోకేష్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం బకాయిపెట్టిన సొమ్ములను ఆయా ఉద్యోగులు, విద్యార్థులకు చెల్లిస్తున్నామని చెప్పారు. అంతేకాదు.. ఆయా కార్యక్ర మాలను కూడా అమలు చేస్తున్నామన్నారు.తాజాగా ఏపీ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను రూ.600 కోట్లను విడుదల చేసింది. ఈ సొమ్ములు.. జగన్ హయాంలో చెల్లించాల్సి ఉందని.. కానీ, ఆయన చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసి వెళ్లిపోయారని.. కానీ, తాము విద్యార్థులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ఆర్థిక ఇబ్బందు లు ఉన్నప్పటికీ.. బకాయి నిధులు విడుదల చేసినట్టు మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అదేవిధంగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన డీఏ బకాయిలను కూడా ఇస్తున్నామన్నారు.కానీ, జగన్ అధికారం చేపట్టిన తర్వాత.. గత టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అన్ని పనులను నిలిపి వేశారని లోకేష్ గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నిర్మించారన్న కారణంగా రూ.9 కోట్ల విలువైన ప్రజాభవన్‌ను నేల మట్టం చేశారని, రాజధాని అమరావతిని నిలిపివేసి.. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారని గుర్తు చేశారు. అంతేకాదు.. చంద్రబాబు హయాంలో నియమితులైన ఏపీపీఎస్సీ చైర్మన్ సహా అనేక మందిని బలవంతంగా పంపించేశారని గుర్తు చేశారు.కానీ, ఒక ప్రభుత్వం.. గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను కొనసాగించాలని లోకేష్ సూచించా రు. అది రాజ్యాంగ ధర్మమని, ప్రజాస్వామ్య స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ విషయాలను జగన్ తెలుసుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. జగన్ వంటి నిరంకుశ మనస్తత్వం.. ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదక రమని లోకేష్ చెప్పారు. అయినా.. వాస్తవాలు తెలుసుకుంటారని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ శాఖలో 10,954 ఉద్యోగాలు



**హైదరాబాద్** :తెలంగాణ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. గ్రామ పరిపాలనను మరింత పటిష్టం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర రెవన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారిక పోస్టులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని ఈ నియామకాలను చేపట్టనున్నారు. త్వరలోనే నియామక ప్రక్రియ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. అయితే ఇటీవల కేబినెట్ సమావేశంలో ఈ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కేబినెట్ నిర్ణయం మేరకు జీపీవో పేరుతో 10,954 పోస్టుల భర్తీకి ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుండగా.. గతంలో వీఆర్వోలుగా పని చేసి ప్రస్తుతం వివిధ శాఖల్లో ఉన్న 6 వేల మందిని జీపీవోలుగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అదనంగా 4వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా.. ఉగాదిన నుంచి అన్ని శాఖల్లో ఖాళీల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. మొత్తం 61,579 పోస్టుల జాబితాను సిద్ధం చేసిన సర్కారు.. ఉగాది తర్వాత వారం లేదా పది రోజుల్లో 55 వేలకు పైగా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 58, 868 పోస్టులను భర్తీ చేసింది.

## మార్నింగ్ వాకింగ్‌కి వెళ్లి.. ఇక తిరిగి రాని లోకాలకు అడిషనల్ డీసీపీ




**హైదరాబాద్** :మరణం అనేది ఎప్పుడు ఏ రూపాన వస్తుందో చెప్పలేం. అనారోగ్యం కావొచ్చు, ఊహించని ప్రమాదం కావొచ్చు ఎలా సంభవిస్తుందో ఎవరూ చెప్పలేరు. వీటిలో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు కూడా ప్రజలను భయాందోళనకు గురి చేస్తు న్నాయి. ఓవర్ స్పీడ్, అజాగ్రత్త కారణంగా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ పరిస్థితుల్లో వాహణదారులే కాకుండా.. పలుమార్లు సామాన్యులు సైతం ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ తరహా ఘటనే హైదరాబాద్ లోని హయత్ నగర్ లో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తెలంగాణ డీజీపీ ఆఫీసులో అడిషనల్ డీసీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బాబ్జీ ప్రాణాలు కోల్పోయారు. లక్ష్మారెడ్డి పాలెం వద్ద ఆయన ఈరోజు తెల్లవారుజామున మార్నింగ్ వాకింగ్ చేస్తుండగా.. ఆర్టీసీ బస్సు బలంగా ఢీ కొట్టడంతో ఈ విషాదం జరిగినట్టు తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందగా.. ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.మరోవైపు ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.బాబ్జీ మరణంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల పోలీసు ఉన్నతాధికారులు సంతాపం తెలియజేస్తున్నారు.

## ఏపీకి తీవ్ర హెచ్చరిక

**అమరావతి** :మండుతున్న ఎండల్లో రాష్ట్ర ప్రజలకు చల్లటి శుభవార్తను అమరావతి వాతావరణశాఖ వినిపించింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అలాగే గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, తీర ప్రాంతాల్లో నివసించేవారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ తరహా వాతావరణం ఈ నెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉంది. దీంతో ప్రజలు హమ్మయ్య అనుకుంటున్నారు. కొద్దిరోజులుగా ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలకు ఈ వార్తతో వర్షం కురవకుండానే వారిపై చల్లటి జల్లులు పడినట్లైంది.బలహీనపడిన ద్రోణిబంగాళాఖాతంలో ఒడిసా రాష్ట్రం నుంచి దక్షిణ విదర్భ వరకు ద్రోణి ఏర్పడింది. చత్తీస్ గడ్ వరకు విస్తరించిన ఈ ద్రోణి బలహీనపడింది. దీంతో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావం వల్లే నాలుగు రోజులపాటు ఏపీలో వర్షాలతోపాటు చల్లటి వాతావరణం నెలకొననుంది. రాయలసీమలో తేలికపాటి నుంచి సాధారణ వర్షాలు కురుస్తాయి. దక్షిణ



కోస్తాలో మోస్తరు వానలు, ఉరుములు, పిడుగులు పడతాయి. ఉత్తర కోస్తాలో మోస్తరు వర్షాలతోపాటు తేలికపాటి జల్లులు పడతాయి. ఏపీతో పాటు తెలంగాణలో కూడా వర్షాలు పడుతున్నాయి. శుక్రవారం రాత్రి హైదరాబాద్ నగరంలో ఉరుములు, మెరుపులతో భారీ వాన కురిసింది. 23వ తేదీ వరకు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.రెండు రాష్ట్రాల్లోను వేసవికాలం రాకుండానే మార్చి నెలలో ఎండలు మండిపోతుండటంతోపాటు కొన్ని ప్రాంతాల్లో వడగాడ్పులు వీస్తున్నాయి. ప్రస్తుతం వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో 40.9, 40.6 డిగ్రీల చొప్పున అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతింటాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈదురు గాలులకు కాపుకొచ్చిన దశలో మామిడికాయలు రాలిపోయాయి. అలాగే విత్తనాలు వేసి పంట మొలకెత్తే సమయంలో ఈ నెలాఖరు వరకు వానలు పడతాయని వాతావరణ కేంద్రం వ్యక్తం చేస్తున్నారు.

## భారతీయ విద్యార్థులు అమెరికాలో నేర్వాల్సింది ఇదే



**అమెరికా** :తిన్నింటివాసాలు ఎప్పుడూ లెక్కబెట్టొద్దంటారు.. ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా ఆ దేశం అడుగుజాడల్లోనే నడవాలి. అమెరికాలో భారతీయ నిబంధనలు పాటిస్తామని.. సంప్రదాయాలు ఆచరిస్తామంటే కుదరదు.. స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఉండే అగ్రరాజ్యంలో ఇప్పుడు అధికారం మారడంతో అంతే నిబంధనలు కఠినతరమయ్యాయి. అమెరికాలో ఇండియన్ లా ఉంటామంటే కుదరదు.. అమెరికాలో అమెరికన్ లాగా ఉంటేనే మనగుడ సాగించగలం.. ముఖ్యంగా చదువుకోవడానికి అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులు ఇది పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అమెరికాలోని భారతీయ విద్యార్థులు ఆ దేశ చట్టాలకు కట్టుబడి ఉండాలని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం స్పష్టం చేసింది. ఇటీవల ఇద్దరు భారతీయ విద్యార్థుల వీసాలు రద్దు చేయబడిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ చేయబడ్డాయి. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా అమెరికాలోని భారతీయ రాయబార కార్యాలయం , కాన్సులేట్ కార్యాలయాలు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసా , వలస విధానాలకు సంబంధించిన నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల యొక్క ప్రత్యేక హక్కు అని, వాటిని గౌరవించడం , పాటించడం విద్యార్థుల బాధ్యత అని పేర్కొంది.వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో పోస్ట్-డాక్టోరల్ పరిశోధకుడిగా ఉన్న బదర్‌ఖాన్ సూరి, హమాస్‌కు మద్దతుగా విశ్వవిద్యాలయంలో ప్రచారం చేస్తున్నాడని అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికారులు ఆరోపించారు. దీని ఫలితంగా అతని వీసా రద్దు చేయబడింది. గత సోమవారం వర్జీనియాలోని అతని నివాసం నుండి అదుపులోకి తీసుకోబడ్డాడు. అయితే, వర్జీనియా కోర్టు అతనికి తాత్కాలిక ఉపశమనం కలిగించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అతని బహిష్కరణను నిలిపివేసింది.మరో ఘటనలో పాలస్తీనాకు అనుకూలంగా జరిగిన నిరసనల్లో పాల్గొన్నందుకు రంజని శ్రీనివాసన్ అనే భారతీయ విద్యార్థిని వీసా కూడా రద్దు చేయబడింది. ఆమె కార్యకలాపాలు తీవ్రవాద సంస్థ హమాస్‌కు మద్దతుగా ఉన్నాయని అమెరికా పేర్కొంది. ఈ నెల 5న వీసా రద్దు కావడంతో ఆమె స్వయంగా అమెరికాను విడిచి వెళ్లిపోయింది.ఈ వరుస పరిణామాలపై భారత ప్రభుత్వం స్పందించింది. విదేశాంగ శాఖ కార్యదర్శి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, ఇద్దరు విద్యార్థులు కూడా సహాయం కోసం అమెరికాలోని భారతీయ దౌత్య కార్యాలయాలను సంప్రదించలేదని తెలిపారు."భారతదేశానికి విదేశీ పౌరులు వచ్చినప్పుడు, వారు మన చట్టాలు , నిబంధనలకు కట్టుబడి ఉండాలని మేము ఆశిస్తాము. అదేవిధంగా భారతీయ పౌరులు విదేశాలలో ఉన్నప్పుడు, వారు అక్కడి చట్టాలు.. నిబంధనలను పాటించాలి" అని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల కళాశాలలు, పాఠశాలలు , విశ్వవిద్యాలయాలను ఉద్దేశించి ట్రంప్ చేసిన హెచ్చరికలను కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. చట్టవిరుద్ధ నిరసనలను అనుమతించే విద్యా సంస్థలకు ఫెడరల్ నిధులను నిలిపివేస్తామని, ఆందోళనకారులను జైలుకు లేదా వారి స్వదేశానికి పంపిస్తామని ఆయన హెచ్చరించారు. అమెరికన్ విద్యార్థులైతే ఆయన పేర్కొన్నారు.

# స్టాలిన్ సమక్షంలో వారిద్దరూ ఒకటయ్యారు..

**హైదరాబాద్:** డీలిమిటేషన్ విషయంలో మోదీ ప్రభుత్వంపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. ఇవాళ(శనివారం)ముషీరాబాద్ నియోజకవర్గంలో రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ , స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అన్ని ప్రాంతాలకు, అన్నివ ర్గాలకు మోదీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని చెప్పారు. దక్షిణ భారతదేశానికి ఎక్కడ? అన్యాయం జరగదని స్పష్టం చేశారు. దక్షిణ భారత అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. దక్షిణ భారతదేశానికి సంబంధించి విపక్షాల సర్టిఫికెట్? అవసరం లేదని కిషన్‌రెడ్డి చెప్పారు.అన్ని ప్రాంతాలకు బీజేపీ సమన్యాయం చేస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్‌కు దురద పుడితే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీమంత్రి కేటీఆర్ వెళ్లి



గొకుతున్నారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే విపక్షాల నేతలు లేని పోని హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు. తమ స్వార్థ రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వం మీద బురద జల్లుతున్నారని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.రేవంత్ , బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం: ఏలేటి మహేశ్వర రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డితో మాజీ మంత్రి హరీష్‌రావు భేటీ తర్వాతే కేటీఆర్ చెన్నై వెళ్లారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి విమర్శించారు. చెన్నై సమావేశం తర్వాత రేవంత్, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం బయట పడిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఇండియా కూటమిలో లేదు.. అయిన చెన్నై ఎందుకు వెళ్లారని నిలదీశారు. ఇండియా కూటమిలో బీఆర్ఎస్ కలుస్తుందా అని ప్రశ్నించారు. మరెందుకు కేటీఆర్ అఖిలపక్షం మీటింగ్‌కు వెళ్లారని నిలదీశారు. బీఆర్ఎస్ అవినీతిని వంద రోజుల్లో బయటపెడతానని సీఎం రేవంత్ చెప్పారని అన్నారు. 15 నెలలు గడుస్తున్నా బీఆర్ఎస్ అవినీతిని సీఎం రేవంత్ ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఈ మీటింగ్‌తో రెండు పార్టీల మధ్య రహస్య ఒప్పందం కుదిరిందనే అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయని ఏలేటి మహేశ్వర రెడ్డి విమర్శించారు.

# అమెరికా ఆరోతరం ఫైటర్ జెట్... మైండ్ బ్లోయింగ్ అంట



**అమెరికా** :ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ అత్యాధునికమైన ఐదో తరం ఫైటర్ జెట్లను అభివృద్ధి చేయడం లేదా వాటిని తమ సైనిక బలగాల్లో చేర్చుకోవడంపై దృష్టి సారించాయి. అయితే ఈ సమయంలో అమెరికా ఒక అడుగు ముందుకేసి నేరుగా ఆరో తరం ఫైటర్ జెట్ అభివృద్ధిపై దృష్టి సారించడం ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానంలో తమ ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు అమెరికా చేస్తున్న ఈ ప్రయత్నం భవిష్యత్తులో వైమానిక యుద్ధరంగంలో పెను మార్పులకు నాంది పలికే అవకాశం ఉంది.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యుద్ధవిమానాన్ని రూపొందించే బాధ్యతను ప్రముఖ విమానయాన సంస్థ బోయింగ్ కు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రపంచంలో మరే విమానం కూడా దరిదాపుల్లోకి రాని విధంగా మా ఫైటర్ జెట్ ఉంటుంది. దీనికి ఎఫ్-47 అని పేరు పెట్టాం. ఇప్పటికే ఐదేళ్లుగా దీని ప్రయోగాత్మక నమూనాని రహస్యంగా పరీక్షిస్తున్నాం" అని సంచలన ప్రకటన చేశారు. ట్రంప్ చేసిన ఈ ప్రకటన ప్రపంచ దేశాలన్నింటినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఐదో తరం యుద్ధవిమానాల గురించే ఇంకా చర్చిస్తున్న తరుణంలో అమెరికా ఏకంగా ఆరో తరం విమానాన్ని అభివృద్ధి చేస్తూ రహస్యంగా పరీక్షించడం నిజంగానే ఊహించని పరిణామం.- అసాధారణమైన శక్తి సామర్థ్యాలతో ఎఫ్-47.?అమెరికా అభివృద్ధి చేస్తున్న ఈ ఎఫ్-47 ఫైటర్ జెట్ ఎలాంటి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉంటుందనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. అయితే నిపుణులు మాత్రం ఇది ప్రస్తుతం ఉన్న ఐదో తరం విమానాల కంటే ఎన్నో రెట్లు శక్తిమంతమైనదిగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇందులో లేజర్ ఆయుధాలు, అత్యాధునిక రాడార్ వ్యవస్థలు, శత్రువుల రాడార్లకు చిక్కని స్టెల్త్ టెక్నాలజీ మరింత మెరుగుపరచబడి ఉండవచ్చని భావిస్తున్నారు. అంతేకాకుండా ఇది మానవ రహితంగా కూడా పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉండే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఐదో తరం ఫైటర్ జెట్లు ఇప్పటికే అత్యంత వేగంగా దూసుకుపోతూ శత్రువుల కళ్లు గప్పి దాడులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. మరి ఆరో తరం ఫైటర్ జెట్ ఎలాంటి విప్లవాత్మక మార్పులను తీసుకురానుందో ఊహించడం కూడా కష్టమే. బహుశా ఇది శత్రుదేశాల గగనతలంలోకి చొచ్చుకెళ్లి సమాచారాన్ని సేకరించడం, సైబర్ దాడులు చేయడం, క్షిపణులను నేలకూల్చడం వంటి అనేక రకాల విధులను నిర్వర్తించగలదు.- ప్రపంచ ఆయుధ పోటీలో కొత్త శకం:అమెరికా ఆరో తరం ఫైటర్ జెట్ అభివృద్ధి ప్రపంచ ఆయుధ పోటీలో ఒక కొత్త శకానికి నాంది పలికే అవకాశం ఉంది. ఇప్పటికే రష్యా, చైనా వంటి దేశాలు కూడా ఐదో తరం యుద్ధవిమానాలను అభివృద్ధి చేయడంలో పోటీ పడుతున్నాయి. ఈ తరుణంలో అమెరికా ఒక అడుగు ముందుకేయడం మిగిలిన దేశాలకు ఒక సవాలుగా మారనుంది. ఒకవేళ ఎఫ్-47 నిజంగానే ట్రంప్ చెప్పినంత శక్తివంతమైనది అయితే భవిష్యత్తులో వైమానిక ఆధిపత్యం కోసం దేశాల మధ్య తీవ్రమైన పోటీ నెలకొనే అవకాశం ఉంది.అయితే, ఆరో తరం ఫైటర్ జెట్ అభివృద్ధి అంత సులువుగా జరిగే ప్రక్రియ కాదు. దీనికి భారీగా నిధులు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిష్ణాతులైన శాస్త్రవేత్తలు అవసరం. అమెరికా ఇప్పటికే ఐదేళ్లుగా దీనిపై రహస్యంగా చేసుకోవచ్చు.

## ఇలా చేస్తే.. లిఫ్ట్ ప్రమాదాల నుంచి ఈజీగా బయటపడొచ్చు..




**ఖమ్మం** :ఈ మధ్య కాలంలో లిఫ్ట్ ప్రమాదాలు బాగా పెరిగిపోయాయి. మరీ ముఖ్యంగా తెలంగాణలో తరచుగా లిఫ్ట్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో నాలుగు వారాల్లో ఏకంగా నాలుగు ప్రమాదాలు జరిగాయి. తాజాగా, ఖమ్మం నగరంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రి లిఫ్ట్ జారి కిందపడింది. ఈ ప్రమాదంలో సరోజనమ్మ అనే మహిళ చనిపోయింది. మనిషి శ్రమను తగ్గించే లిఫ్ట్‌ల కారణంగా లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. కొన్ని సార్లు భద్రతా ప్రమాణాలు పాటించకపోవటం వల్ల, నాసిరకం లిఫ్ట్‌లు వాడటం వల్ల ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. సాధారణంగా లిఫ్ట్ డోర్ల కారణంగా తరచుగా ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. కానీ, ఈ మధ్య కాలంలో ఏకంగా లిఫ్ట్‌లు ఊడి కిందపడిపోతున్నాయి. ఇలా లిఫ్ట్‌లు కింద పడుతున్నపుడు ఏం చేయాలో.. ప్రాణాలు ఎలా రక్షించుకోవాలో చాలా మందికి తెలీదు. లిఫ్ట్ కింద పడుతున్నపుడు ఈ పనులు చేస్తే ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.లిఫ్ట్ కూలిపోతుంటే ఏం చేయాలి?..లిఫ్ట్ వేగంగా కింద పడుతు న్నపుడు లిఫ్ట్ ఫ్లోర్ మీద పడుకోవాలి. మీ శరీరాన్నంతా విస్తరించి.. లిఫ్ట్ ఫ్లోర్‌కు బాగా ఆనించాలి. ఇలా చేయటం వల్ల కిందపడ్డపుడు కలిగే నష్టం తీవ్రత తగ్గుతుంది. ఇలా కాకుండా మీరు నిలబడ్డా.. కూర్చొన్నా కూడా దాని తీవ్రత ఎక్కువగా ఉంటుంది. తర్వాత మీ తలను రెండు చేతుల్తో కప్పేసుకోవాలి. ఇలా చేస్తే మీ తలకు ప్రమాదకరమైన గాయాలు అవ్వకుండా ఉంటాయి. సినిమాల్లో చూపించినట్లు చేయకూడదు.

# మహానగరాల్లో మాయగాళ్లు.. ముఖ్యమంత్రులు ఏం చేస్తున్నారు

**హైదరాబాద్ :**మహానగరాల్లో మాయగాళ్లు.. ఈ మాట ప్రతిపక్ష నాయకులు అనడం లేదు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని అధికార పార్టీ నాయకులే బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ మాయగాళ్లు.. కంటికి కనిపించనివారు కాదు.. ప్రజలతో ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలే కావడం గమనార్హం. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ.. గత నాలుగు రోజులుగా ఈ విషయంపైనే అధికార పార్టీ నాయకుల మధ్య చర్చ జరుగుతుండడం గమనార్హం. దోచుకో-దాచుకో.. నినాదాన్ని ఒంటబట్టించుకున్న ఈ మాయగాళ్ల కారణంగా సర్కార్లు చేస్తున్న మేళ్లు.. సముద్రంలో నీళ్ల మాదిరిగా మారుతున్నాయన్నది అధికార పార్టీలకు అందుతున్న సమాచారం.ఏపీ విషయం ఇదీ..ఏపీలో కూటమి పార్టీలకు 164 మంది ఎమ్మెల్యేలు ఉంటే.. వీరిలో సగానికి పైగా ఎమ్మెల్యేలు.. ధక్కా ముక్కీ లు తిన్న ఉద్ధండులేనన్నది ప్రస్తుతం జరుగుతున్న చర్చ. ఒకరు.. భూముల కబ్జాలకు సెటిల్మెంట్ లకు తెరదీస్తుంటే.. మరొకరు.. ఇసుక, ఇంకొకరు మద్యం.. ఇవన్నీకాదనుకుంటే.. బదిలీల్లో తమ హవా కోసం ప్రయత్నిస్తున్నా రు.. ఇలా.. జేబు కాదు.. పెట్టెలు నింపుకొనేందుకు కాదేదీ.. అనర్హం అన్నట్టుగా



మారిపోయింది. తాజాగా రెండు రోజుల నుంచి టీడీపీ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు.. వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు ఇవే. అధికార పార్టీ ఎమ్మెల్యేలే.. మాయగాళ్లుగా మారి.. ప్రజలనుంచి దోచుకుంటున్న తీరు.. లేఖలు, ఆధారాలతో సహా అందుతున్న పరిస్థితి కనిపిస్తోంది.తెలంగాణలో ఏం జరుగుతోంది తెలం గాణలో పైకి అంతా బాగుందని అనిపించినా.. అంతర్గత కుమ్ములాటలు జిల్లాలస్థాయిలో కాంగ్రెస్ లోనే కనిపిస్తున్నాయన్నది నిర్వివాదాంశం. రియల్ ఎస్టేట్ వెంచర్ల నుంచి నిర్మా ణాల ద్వారా.. ప్రభు త్వం ఇచ్చే సంక్షేమ కార్యక్రమాల నుంచి పథకాల అమలు వరకు.. చేతులు తడుపుకోవడం కాదు.. సంచు లు సైతం నింపేసుకుంటున్న ఎమ్మెల్యేలు.. నగరాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసుకున్న విషయం.. తాజాగా ఇంటెలిజెన్స్ వర్గాలే.. ముఖ్యమంత్రిపేషీకి చేరవేశాయి. వీరిలో పేరు మోసిన నాయకులు, అధిష్టానం దగ్గర బలమైన లాబీయింగ్ చేయగలిగిన నాయకులు ఉండడం గమనార్హం. ముఖ్యమంత్రుల తీరిదీ..ఇక, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల తీరు.. మాయగాళ్లను గుర్తించలేని పరిస్థితిలో ఉండడం గమనార్హం. ఏపీ ముఖస్తుతికి ప్రాధాన్యం ఇస్తున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. వెనుక ఏం జరుగుతున్నా.. మీ పాలన బాగుందన్న ప్రశంసలు వస్తే చాలన్నట్టుగా చంద్రబాబు ఉండడం.. తమ్ముళ్లకు చాలా వరకు కలిసి వస్తోంది. ఇక, తెలంగాణ ముఖ్యమంత్రి అసలు వీటిని పట్టించుకునే తీరికే లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తెలిసి కూడా.. తెలియనట్టే వ్యవహరిస్తున్నారు. ఫలితంగా.. వీరు చేస్తున్న కృషి, ఇరు రాష్ట్రాలను డెవలప్ చేయాలన్న లక్ష్యం.. వంటివి మాయగాళ్లు చేస్తున్న మహా మోసాల కారణంగా.. చిత ్తవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.


# బడ్జెట్‌కు 10 వేల సూచనలు అందాయి రేఖాగుప్తా



**న్యూఢిల్లీ:** అసెంబ్లీలో త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌కు సంబంధించి ప్రజల నుంచి సుమారు 10 వేల సూచనలు అందినట్టు ముఖ్యమంత్రి రేఖాగుప్తా తెలిపారు. 'వికసిత్ ఢిల్లీ బడ్జెట్' రూపకల్పన కోసం నిపుణులతో సహా వివిధ వర్గాలను తమ ప్రభుత్వం సంప్రదించిందని, ప్రజల నుంచి ఇ-మెయిల్ ద్వారా 3,300 సూచనలు, వాట్సాప్ ద్వారా 6,982 సూచనలు వచ్చాయని చెప్పారు. వికసిత్ ఢిల్లీ బడ్జెట్‌కు సమగ్ర రూపం ఇచ్చేందుకు ఈ సమాచారం కీలకం కానుందని తెలిపారు."ఇది కేవలం ప్రభుత్వ బడ్జెట్ కాదు. ఢిల్లీ ప్రజల బడ్జెట్. ఇందులో ప్రభుత్వ పథకాల్లో ఏ వర్గాలను దూరంగా ఉంచలేదు. మహిళా సాధికారత, నిరంతరాయ విద్యుత్, నీటి సరఫరా, వాయు కాలుష్య నియంత్రణ, యమునా జలాల ప్రక్షాళన, విద్యాప్రమాణాలను మెరుగుపరచడం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు మెరుగుపరచడం సహా కీలక అంశాలన్నింటినీ చేర్చాం" అని సీఎం వివరించారు.బడ్జెట్ సమావేశాలు మార్చి 24న 'ఖీర' ఫంక్షన్‌తో ప్రారంభమవుతాయని, 25న బడ్జెట్ సమర్పణ జరుగుతుందని, 28వ తేదీ వరకూ సమావేశాలు జరుగుతాయని సీఎం వివరించారు. 27 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి బడ్జె ఇదని, ప్రధాన అద్దంపడుతుదని చెప్పారు.

# భర్తకు భార్య భరణం చెల్లించాలంటే

**జపాన్ :**భరించలేని భార్యకు విడాకులు ఇవ్వాలంటే భర్త భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. తన సొంత ఆస్తులను భార్యకు కోల్పోవాలి. కోర్టులో భార్య ఏం చెబితే అదే చట్టం!.. హిందూ వివాహ చట్టం గురించి ఇలాంటి ఎన్నో అపోహలు ఉన్నాయి. నిరూపించగలిగితే భర్త కూడా భార్య నుంచి భరణం అందుకోగలడా? అంటే.. అదెలాగో తెలుసా? ఇది తెలుసుకోవాలంటే అసలు కోర్టులు భరణాన్ని ఎలా నిర్ణయిస్తాయో తెలుసుకోవాలి.విడాకుల సందర్భంలో భార్యాభర్తలిద్దరి ఆర్థిక స్థితి, ఆధారపడిన జీవిత భాగస్వామి, పిల్లల న్యాయపరమైన అవసరాలు, దరఖాస్తుదారుడి స్వతంత్ర ఆదాయం -ఆస్తులు లేదా ఆధారపడిన జీవిత భాగస్వామి చేసే చట్టపరమైన ఖర్చులు, ఇరు పార్టీల ఆదాయం, వివాహ సమయంలో ప్రవర్తన, సామాజిక, ఆర్థిక స్థితి, వ్యక్తిగత ఖర్చులు వంటి అనేక అంశాలను ఫ్యామిలీ కోర్టు పరిగణనలోకి తీసుకుంటుంది. ఇవన్నీ చాలా కాంప్లికేషన్లను తెస్తాయి గనుక చాలా భరణ వివాదాలు సుప్రీంకోర్టుకు చేరుకుంటాయి! అని భారత సుప్రీంకోర్టు న్యాయవాది ఒకరు చెప్పారు.భరణ చట్టాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు గతంలోనే హెచ్చరించింది. భరణం ఉద్దేశ్యం ఆధారపడిన జీవిత భాగస్వామికి మద్దతు ఇవ్వడం.. దీని అర్థం ఇతర పక్షాన్ని శిక్షించడం కాదని పేర్కొంది. పురుషులు భరణం పొందవచ్చా? అంటే.. భరణం సాధారణంగా భార్యలకు ఆర్థిక సహాయాన్ని ఉద్దేశించినది.. అయితే చాలా అసాధారణ పరిస్థితులలో




మగవారు కూడా భరణం పొందేందుకు భారతీయ చట్టంలో క్లాజ్ ఉంది.హిందూ వివాహ చట్టం, 1955లోని సెక్షన్లు 24 25 ప్రకారం, భర్తలు తమ భార్యలపై ఆర్థికంగా ఆధారపడటాన్ని నిరూపించగలిగితే భరణం అభ్యర్థించవచ్చు. అయితే ప్రత్యేక వివాహ చట్టం 1954 , గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 2005 వంటి చట్టాలు ప్రధానంగా భర్తలు భార్యలకు భరణం చెల్లించడం గురించే నిర్దేశిస్తాయి. భర్త ఏదైనా అంగవైకల్యం కారణంగా సంపాదించలేని స్థితిలో ఉంటే, అతడికి సంపాదించే భార్య భరణం చెల్లించుకోవాలి. అయితే కోర్టులు చాలావరకూ పురుషులకు భరణం ఇవ్వడానికి ఇష్టపడవు! అని సుప్రీం లాయర్ ఒకరు విశ్లేషించారు.

ఇతర దేశాలలో భరణం లెక్కింపులు, జీవిత భాగస్వామి మద్దతు విషయానికి వస్తే వివిధ దేశాలు విభిన్న విధానాలను అనుసరిస్తాయి. అమెరికా, యూకేలో కొన్ని రాష్ట్రాలు కోర్టులు ఒక స్థిరమైన సూత్రాన్ని ఉపయోగిస్తాయి. మరికొన్ని దేశాల్లో జీవితాంతం చెల్లింపుల కంటే స్వల్పకాలిక ఆర్థిక సహాయం కోరతాయి. స్కాండినేవియన్ దేశాలలో భరణం చాలా అరుదు. ఎందుకంటే భాగస్వాములిద్దరూ ఎవరికి వారు సంపాదనాపరులుగా ఉంటారు. చైనా, జపాన్ లో కోర్టులు ఒకేసారి చెల్లింపు పరిష్కారం నిర్ణయిస్తాయి. మధ్యప్రాచ్య దేశాలు షరియా చట్టాన్ని అనుసరిస్తాయి. మద్దతు సాధారణంగా విడాకుల తర్వాత స్వల్ప కాలానికి పరిమితం. భారతదేశంలో విడాకుల వ్యవహారం తప్పుడు పంథాలో భర్తను బలి పశువును చేసే విధంగా చాలా కాలం ఉందని ప్రముఖ అడ్వకేట్ వ్యాఖ్యానించారు. దీనితో పోలిస్తే చాలా దేశాలు తప్పుకు ఆస్కారం లేని విధానాన్ని విడాకులలో అనుసరి స్తున్నాయని ఆయన తెలిపారు.కేసుల వారీగా విధానం భరణ చెల్లింపులను ఇతర పాశ్చాత్య న్యాయ వ్యవస్థల మాదిరిగా కాకుండా, భారతీయ కోర్టులు ప్రతి కేసును ఒక్కొక్కటిగా విడిగా చూస్తాయి. ఇరు పార్టీల ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి కోర్టు ఏకమొత్తం చెల్లింపు లేదా నెలవారీ నిర్వహణను ఆదేశించవచ్చు. క్రికెటర్ చాహల్- ధనశ్రీ విడాకుల వ్యవహారంలో 4.75 కోట్ల చెల్లింపుతో కాపురం ముగింపు తీర్పు వెలువడిన నేపథ్యంలో భరణంపై మరోసారి చాలా చర్చ సాగుతోంది.

# అలా ఐతే బీజేపీ అధ్యక్షుడు రబ్బర్ స్టాంపే రాజా సింగ్ సంచలనం



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడి నియామకం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. బీజేపీ అధ్యక్ష పదవిపై చాలా మంది సీనియర్ నేతలు ఆశలు పెట్టుకోవడంతో ఎవరిని వరించేది ఉత్కంఠగా మారింది. మరోవైపు కొందరు నేతలు పార్టీ అధ్యక్ష పదవిపై అంతర్గత సమావేశాల్లో మాట్లాడుతుండగా.. మరికొందరు మాత్రం బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు.తాజాగా, బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ సొంత పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి త్వరలోనే బీజేపీ కొత్త అధ్యక్షుడు వస్తున్నట్లు చెప్పారు. కొత్త ప్రెసిడెంట్‌ను ఎన్నుకునేది రాష్ట్ర కమిటీనా, జాతీయ నాయకత్వమా? అని ప్రశ్నించారు. అంతేగాక, తెలంగాణ బీజేపీ రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే కొత్త అధ్యక్షుడు రప్పర్ స్టాంప్‌గానే ఉంటారన్నారు.పార్టీ కొత్త అధ్యక్షుడిని జాతీయ కమిటీ నిర్ణయిస్తే బాగుంటుందన్నారు రాజా సింగ్. గతంలో మనం చూసిన అధ్యక్షుడు గ్రూప్ తయారు చేసుకుని పార్టీకి నష్టం చేశారని అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులను, జైలుకెళ్లిన కార్యకర్తలని గతంలో పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చే పార్టీ అధ్యక్షుడు అదే గ్రూపిజం చేస్తే పార్టీకి నష్టమని, ప్రస్తుతం పార్టీలో మంచి నాయకుల చేతులు కట్టి పడేశారని అన్నారు.పార్టీలో సీనియర్ నాయకులకు స్వేచ్ఛ ఇస్తే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ కొత్త అధ్యక్షుడు సీఎంతో రహస్య భేటీలు నిర్వహించవద్దన్నారు. బయటపెడుతున్నారన్నారు.

# భవనాల బిల్డర్లు, సర్వేయర్లకు ఏపీ ప్రభుత్వం శుభవార్త



**అమరావతి :**ఏపీలో ఐదేళ్లుగా కుదేలైన రియల్ ఎస్టేట్ రంగానికి తిరిగి ఊపుతెచ్చేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రియల్ ఎస్టేట్ రంగంలో కీలకమైన బిల్డర్ల కోరిక మేరకు వారికి ఓ కీలక వెసులుబాటునిస్తూ అంగీకారం తెలిపింది. తాజాగా మంత్రి నారాయణతో జరిగిన భేటీలో ఈ మేరకు రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు, అధికారులకు క్లారిటీ ఇచ్చారు. ఇది కచ్చితంగా బిల్డర్లకు తమ భవనాల నిర్మాణం వేగవంతం చేసేందుకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.రాష్ట్రంలో భవన నిర్మాణాలు చేసే బిల్డర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన బిల్డింగ్ ఫీజుల్ని వాయిదాల్లో చెల్లించేందుకు మంత్రి నారాయణ అంగీకరించారు. ప్రస్తుతం బిల్డర్లు భవన నిర్మాణం ప్రారంభించగానే ఆయా ఫీజుల్ని ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఇలా భవన నిర్మాణం పూర్తి కాక ముందే ఫీజులు ప్రభుత్వానికి చెల్లించడం తమకు భారంగా మారిందని వారు తెలిపారు. అలా కాకుండా భవన నిర్మాణం పూర్తయి అక్యుపెన్సీ సర్టిఫికెట్ వచ్చేలోగా వాటిని వాయిదాల్లో చెల్లించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.దీంతో ప్రభుత్వం ఈ ఫీజుల్ని భవన నిర్మాణం ప్రారంభమైన తర్వాత వాయిదాల్లో 10 శాతం వడ్డీతో కలిపి చెల్లించేందుకు అనుమతి ఇచ్చింది. తద్వారా వారిపై ఆర్థిక భారం తగ్గనుంది. అదే సమ యంలో 300 చదరపు మీటర్లలో నిర్మించే భవనాలకు సెట్ బ్యాక్ తగ్గింపు, 300-500 చదరపు మీటర్లలో నిర్మించే భవనాలకు సెట్ బ్యాక్ తగ్గింపుతో పాటు టీడీఆర్ బాండ్లు వాడుకునే అవ కాశం కల్పించాలన్న విజ్ఞప్తిపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. దీంతో ఆయా విష యాల్లోనూ వారికి ఊరటదక్కే అవకాశం ఉంది.మరోవైపు బిల్డింగ్ పర్మిషన్ల కోసం సివిల్ ఇంజ నీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఆన్ లైన్ లో ప్లాన్ దరఖాస్తు చేసేందుకు ఇచ్చే సర్వేయర్ లైసెన్స్ ను కేవలం రూపాయికే ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో ప్రస్తుతం రూ.5 వేలుగా ఉన్న ఈ ఫీజు కాస్తా రూపాయికి తగ్గబోతోంది. అలాగే భవన నిర్మాణాలకు ఫాస్ట్ ట్రాక్ విధానంలో అనుమతుల జారీ విషయంలోనూ చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

# ఏపీలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ పై గుడ్ న్యూస్ నిధుల విడుదల

**అమరావతి :**ఏపీ విద్యార్థులకు ప్రభుత్వం ఎట్టకేలకు గుడ్ న్యూస్ చెప్పింది. విద్యాసంవత్సరం ముగి ంపు దశకు చేరుకున్న తరుణంలో విద్యా సంస్థల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఊరటనిస్తూ ఓ కీలక పథకానికి సంబంధించి రూ.600 కోట్ల బకాయిల్ని ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలో మరో విడతగా రూ.400 కోట్లు విడుదల



చేస్తామని కూడా ప్రకటించింది. ఆ లోపు విద్యార్థుల్ని ఇబ్బందిపెడితే ఊరుకోబోమని విద్యాసంస్థల్ని హెచ్చరించింది.ఏపీలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల బకాయిలు భారీగా పేరుకుపోయాయి.దీంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల్లో రూ.600 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో విద్యార్థులు తమ ఫీజుల్ని స్కూల్స్, కాలేజీలకు చెల్లించేందుకు వీలు కలిగింది. ఇప్పటికే ఆయా విద్య సంస్థలు ఫీజు చెల్లించలేదన్న కారణంతో విద్యార్థులకు పలు చోట్ల హాల్ టికెట్లు నిరాకరిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వం రూ.600 కోట్ల నిధుల్ని ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం కింద విడుదల చేసింది. త్వరలో మరో రూ.400 కోట్లు విడుదల చేస్తామని కూడా ప్రకటించింది. దశలవారీగా బకాయిలన్నీ చెల్లిస్తామని..విద్యాసంస్థలకు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

కాబట్టి ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావొద్దని..హాల్ టికెట్లు నిలిపివేస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసింది. దీంతో విద్యార్థులకు ఊరట దక్కినట్లయింది.తాజాగా శాసనమండలిలో వైసీపీ సభ్యులు విద్యా ర్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా వైసీ పీ హయాంలో రూ.4200 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టారని విద్యా మ ంత్రి లోకేష్ తెలిపారు. వీటిన్నింటినీ చెల్లించేందుకు తాము సిద్దంగా ఉన్నట్లు సభా సాక్షిగా హామీ ఇ స్తున్నట్లు లోకేష్ తెలిపారు. దీనికి అనుగుణంగా ఇప్పుడు ఈ నిధులు విడుదల చేసినట్లు తెలుస్తోంది

# ఏపీకి కొత్త డీజీపీ ఎవరు యూపీఎస్సీకి ఐదు పేర్లు పంపిన ప్రభుత్వం

ఏపీలో ఇన్ ఛార్జ్ డీజీపీగా ఉన్న హరీష్ కుమార్ గుప్తా స్థానంలో కొత్త డీజీపీ ఎంపిక కోసం కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇవాళ ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లను యూపీఎస్సీకి పంపింది. ఇందులో మూడు పేర్లను ఎంపిక చేసి తిరిగి యూపీఎస్సీ ప్రభుత్వానికి పంపుతుంది. ఇందులో నుంచి ఒక అధికారిని ప్రభుత్వం డీజీపీగా నియమించే అవకాశం ఉంది. దీంతో కొత్త డీజీపీ ఎవరన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.గతంలో డీజీపీగా పనిచేసిన ద్వారకా తిరుమల రావు రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వం కొత్త డీజీపీ ఎంపిక చేయాల్సి ఉంది. ఇందుకోసం



యూపీఎస్సీకి పేర్లు పంపడానికి సమయం లేకపోవడంతో ప్రభుత్వం తాత్కాలిక డీజీపీగా హరీష్ గుప్తాను నియమించింది. గతంలో ఎన్నికల సమయంలోనూ హరీష్ గుప్తాను ఈసీ ఓసారి డీజీపీగా నియమించింది. దీంతో హరీష్ గుప్తాను ఎంపిక చేసిన ప్రభుత్వం.. ఆయనతో పాటు మొత్తం ఐదు పేర్లను యూపీఎస్సీకి పంపింది.రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీ ఎంపిక కోసం యూపీఎస్సీకి పంపిన పేర్లలో సీనియర్ ఐపిఎస్ లు మాదిరెడ్డి ప్రతాప్, రాజేంద్ర నాథ్ రెడ్డి, హరీష్ కుమార్ గుప్తా, కుమార్ విశ్వజిత్. సుబ్రహ్మణ్యం ఉన్నారు.వీరిలో ముగ్గురిని కేంద్రం ఎంపిక చేసి తిరిగి పంపనుంది. అప్పుడు వారిలో ఒకరిని ప్రభుత్వం డీజీపీగా ఎంచుకునే అవకాశాలున్నాయి. అప్పుడు ఆయన్ను కొత్త డీజీపీగా నియమించనున్నారు. ఎలాగో కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వమే ఉండటంతో ప్రభుత్వ ఛాయిస్ మేరకే డీజీపీ ఎంపిక ఉండొచ్చని తెలుస్తోంది.

# ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి



**పశ్చిమగోదావరి :**ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృత్యువాత పడిన ఘటన ఏపీలో చోటుచేసుకుంది. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలం చినకాపావరంకు చెందిన సాయిపవణ్, శరత్ కుమార్ 5వ తరగతి చదువు తున్నారు. ఒంటిపూట బడులు కావడంతో పాఠశాల అయ్యాక కాలువలో స్నానానికి దిగిననారు. శనివారం మధ్యాహ్నం సాయి పవణ్, శరత్ కుమార్ ఇద్దరు కలిసి పాతవయ్యేరు కాలువలో ఈతకు వెళ్లారు. ఇద్దరికి ఈత రాకపోయినా నీటి ప్రవాహంలోకి దిగారు. కాలువలో నీటి ఉధృతి కారణంగా నీటమునిగి మృత్యువాత పడ్డారు.స్థానికులు చూసి బయటకి తీయగా.. అప్పటికే ఇద్దరూ మృతిచెందారు.

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరున్నారు. అనంతరం ప్రమాదం గురించి స్థానికులను అడిగి వివరాలు సేకరించారు. ఇద్దరు విద్యార్థుల మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆకివీడు ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఇద్దరు విద్యార్థులు ఒక్కసారి మృతి చెందడంతో చినకాపావరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# నేటి నుంచి కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ




**వెలగపూడి :** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ప్రవేశాలకు నేటి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.. సమగ్ర శిక్షా ఎస్పీడీ శ్రీనివాసరావు మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6, 11 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని తెలిపారు. దరఖాస్తులకు సంబంధించి సందేహాలను 70751-59996, 70750-39990 నెంబర్లలో సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చున్నారు.

352 పాఠశాలలు ..ఏపీలో 352 కేజీబీవీలు ఉండగా.. వాటిలో ప్రస్తుతం ఆరో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇటీవలే విడుదలైంది. దీనికి సంబంధించి తాజాగా దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. కేజీబీవీ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 11 చివరి తేదీ అని ఎస్పీడీ తెలిపారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుపేద (బీపీఎల్ పరిధిలోని) బాలికలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు.. పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క సెటైర్లు




**హైదరాబాద్:** అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క చెప్పారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు.వరి వేస్తే ఉరి అనలేదా..హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.నేను ఉండేది అక్కడే..బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటున్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మి ంచిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు.

తమ ఇంటికి వస్తే అన్ని విష యాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల షాక్.. సభా హక్కుల ఉల్లంఘన నోటీస్

**నల్గొండ :**తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు షాక్ ఇచ్చారు. ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు అందజేశారు. ఈ మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మంత్రి కోమటిరెడ్డి సభలో అవాస్తవాలు మాట్లాడుతున్నారని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రోడ్లు, భవనాల శాఖకు సంబంధించి మంత్రి ఇచ్చిన సమాధానం సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు.బీఆర్ఎస్ పాలనలో సీఆర్ఎఫ్ నిధులు రాలేదని మంత్రి వ్యాఖ్యానించినట్టు ఫిర్యాదులో స్పష్టం చేశారు. నల్గొండ నియోజకవర్గ రోడ్లకు నిధులు కేటాయించలేదని, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఎస్క్రో అకౌంట్ తెరవలేదంటూ మంత్రి ఇచ్చిన



సమాధానం పూర్తిగా అవాస్తవమని విన్నవించారు. సభను తప్పుదోవ పట్టిస్తున్న మంత్రిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. అందుకు సంబంధించిన ఆధారాలను స్పీకర్‌కు సమర్పించారు. కోమ టిరెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసును తక్షణమే అనుమతించాలని కోరారు.మరోవైపు అసెంబ్లీలో అధికార, విపక్షాల మధ్య మరోసారి డైలాగ్ వార్ నడిచింది. రోడ్ల నిర్మాణం విషయంలో తాను అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం సరిగా చెప్పలేదన్న హరీష్ రావు వ్యాఖ్యలకు.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. పీపీపీ మోడల్‌లో రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు లేవని.. హైబ్రిడ్ అన్యూటీ మోడల్ లో ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో రోడ్లు నిర్మిస్తుందని చెప్పారు. 100 శాతం నిధులను ప్రభుత్వమే చెల్లిస్తుందని వెల్లడించారు.గ్రామీణ, రాష్ట్ర రహదారులపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం టోల్ ఫీజు వసూలు చేయబోతుందని గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అవన్నీ అవాస్తవేలనని మంత్రి కోమటి రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల, సిద్దిపేట, రెడ్డి ధ్వజమెత్తారు.

# ఏపీలో డ్రగ్ కలకలం.. ఐసిస్ ఉగ్రవాదులు వాడే డ్రగ్స్



**కృష్ణాజిల్లా :**తెలంగాణ వ్యాప్తంగా కలకలం సృష్టించిన డ్రగ్స్ వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా దుమారం రేపుతోంది. ఇన్నాళ్లు ఛోటా మోటాగా అక్కడక్కడ మాత్రమే తక్కువ మోతాదులో డ్రగ్స్ పట్టుబడ్డప్పటికీ.. ఈసారి మాత్రం ఏపీ వ్యాప్తంగా ఈగల్ టీం జరుపుతున్న దాడుల్లో అధికారులకు సైతం ఊహించని షాక్ తగిలింది. ఐసిస్ లాంటి ఉగ్రవాద సంస్థలు వినియోగించే డ్రగ్స్ ని అధికారులు గుర్తించడం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారంగా మారింది.కృష్ణాజిల్లా అవనిగడ్డలో ఉన్న భార్గవ్ మెడికల్ షాప్ లో ఈ ఐసిస్ డ్రగ్స్ ను గుర్తించారు. ఐసిస్, బోకో హారం లాంటి ఉగ్రవాద సంస్థలు ఈ డ్రగ్ విజయవాడ పరిసరాల్లో మెడికల్ షాపుల్లో సులువుగా లభ్యమవడం ఏంటని షాక్ అవుతున్నారు. ట్రేమడాల్ అనే సైకో ట్రోపిక్ సబ్ స్టెన్స్ (మాదక ద్రవ్యం) అనుమతి లేకుండా అమ్ముతున్నట్టు నిర్ధారించారు. ఆపరేషన్ గరుడలో భాగంగా మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించగా.. సంచలన విషయాలు బయటకు వచ్చాయి.అలసట, నిద్ర రాకుండా ఉండటానికి, ఎక్కువ సమయం ఉత్తేజంగా పనిచేయటానికి ఐసిస్, బోకోహరామ్ వంటి ఉగ్రవాద సంస్థలు ఉగ్రవాదులకు.. ఈ ట్రెమడాల్ మాత్రలను అందిస్తుంటాయి. అందుకే వీటికి ప్రపంచ వ్యాప్తంగా ఐసిస్ డ్రగ్‌గా, ఫైటర్ డ్రగ్‌గా పేరుంది. గత రెండేళ్ల కాలంలో ఈ ఒక్క షాపులోనే 55, 961 ట్రెమడాల్ ట్యాబెట్స్, 2, 794 ఇంజెక్షన్లు విక్రయించినట్టు తేల్చారు. అవనిగడ్డలోని భార్గవ మెడికల్ స్టోర్స్‌లో ఈ మాదకద్రవ్యాల రాకెట్ జరుగుతున్నట్టు గుర్తించారు.ఇక ట్రెమడాల్ తయారీ, వినియోగంపై 2018 లోనే కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. అంతే కాకుండా చట్టపరిధిలోకి వీటిని తీసుకొచ్చింది. అనుమతించిన పరిమాణం, కాంబినేషన్‌లో మా( తమే తయారు చేసి వైద్యుల సూచనలతో విక్రయించాలని స్పష్టం చేసింది. కానీ అధికారుల తనిఖీల్లో ఇప్పుడు ఈ డ్రగ్ బాగోతం బయటపడడం అధికారులను సైతం కలవరపెడుతోంది. రికార్డుల్లోనే అంత మేర సేల్స్ జరిగితే.. లెక్కల్లోకి రాకుండా ఎంకెన్ని విక్రయించి ఉంటారో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మెడికల్ స్టోర్ యజమాని కొనకళ్ల రామ్మోహన్‌పై చట్టం కింద కేసు నమోదు చేసి.. అదుం ప్ులోకి తీసుకున్నారు. మరోవైపు అధికారుల విచారణలో మెడికల్ స్టోర్ యజమాని చాలా కాలంగా ఈ మాత్రలు, ఇంజెక్షన్లు విక్రయిస్తున్నట్లు వెల్లడించినట్టు సమాచారం. దీంతో అవనిగడ్డ పరిసర ప్రాంతాల్లో అనేక మంది ఈ మత్తు పదార్థానికి బానిస లుగా మారి ఉంటారని చేస్తున్నారు.

# తాడిపత్రిలో టెన్షన్ టెన్షన్!.. వైసీపీ నేత ఇంటిపై రాళ్ల దాడి



**తాడిపత్రి :** వైసీపీ నేత ఫయాజ్ భాష అక్రమ కట్టడాల కూల్చివేతకు మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అధికారులు ప్రయత్నించగా.. వైసీపీ వర్గాలు ప్రతిఘటించడంతో ఇరువర్గీయుల మధ్య ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. దీంతో అనంతపురం జిల్లా తాడిపత్రిలో టెన్షన్ టెన్షన్‌గా మారింది.నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణంవైసీపీ నేత ఫయాజ్ భాష నూతనంగా నిర్మించిన భవనం మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా ఉందని పలుమార్లు మున్సిపాలిటీ అధికారులు నోటీసులు ఇచ్చారు. వైసీపీ నేత ఫయాజ్ బాషా నూతన భవనం నిర్మాణానికి ఐదు సెంట్లకు మాత్రమే పర్మిషన్ తీసుకుని 12 సెంట్లలో నూతన భవనం నిర్మించారని మున్సిపాలిటీ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో అక్రమ భవన నిర్మాణాన్ని కూల్చేందుకు మున్సిపాలిటీ అధికారులు, కౌన్సిలర్లు వైసీపీ నేత పయాజ్ భాషా ఇంటికి చేరుకున్నారు. వీరిని వైసీపీ నేత ఫయాజ్ భాషా తన అనుచరులతో అడ్డుకున్నారు. ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటుందేమోనని ముందు జాగ్రత్త చర్యగా తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో ఇరువురి మధ్య చర్చలు జరిపారు.ఇరువర్గాల మధ్య రాళ్ల దాడితనకు కోర్టు అనుమతులు ఉన్నాయని పోలీసులకు మున్సిపాలిటీ అధికారులకు వైసీపీ నేత తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన అనుచరులతో పెద్ద ఎత్తున వైసీపీ నేత ఫయాజ్ బాషా ఇంటి వద్దకు చేరుకున్నారు. దీంతో వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో టీడీపీ శ్రేణులు వైసీపీ నేత ఇంటిపై రాళ్ల దాడికి దిగారు.

ఈ రాళ్ల దాడిలో ఇంటి అద్దాలు, సీసీ కెమెరాలు పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి పోలీసు బలగాలను రప్పించి వైసీపీ, టీడీపీ శ్రేణులను చెదరగొట్టడంతో రాళ్లదాడి అదుపులోకి వచ్చింది. జిల్లా ఎస్పీ జగదీష్ తాడిపత్రికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో వైసీపీ, టీడీపీ నేతల మధ్య రాళ్లదాడి జరగడంతో అనంతపురం రేంజ్ డిఐజి షి మోషి, ఎస్పీ జగదీష్, ఏఆర్ ఏఎస్ పి తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ లో మకాం వేశారు. ఎటువంటి అల్లర్లు జరగకుండా తాడిపత్రిలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు.

# వీడెవడండీ బాబూ జాబ్ ఇవ్వలేదని ఏకంగా ఫేక్ ఎస్బిఐ బ్యాంకునే పెట్టేసాడా




**హైదరాబాద్:** బ్యాంకు ఉద్యోగుల పేరిట ఫోన్ చేసి అకౌంట్ వివరాలు సేకరించి మోసాలు చేయడం చూసాం... ఫోన్ కు వచ్చే లింకులు, మెసేజ్ లను ఓపెన్ చేసి డబ్బులు పోగొట్టుకున్నవారిని చూసాం... ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు కొట్టేసే కేటుగాళ్లను చూసాం... ఇలా ఆన్ లైన్ బ్యాంక్ సేవలు అందుబాటులోకి వచ్చాక చాలారకాల మోసాలు వెలుగుచూస్తున్నాయి. ఇదంతా మనకు తెలియకుండా మన బ్యాంక్ డిటెయిల్స్ సేకరించే మోసగించే బ్యాచ్... కానీ మన కళ్లముందే, మన చేతులతోనే డబ్బులిచ్చేలా చేస్తూ ఘరానా మోసాలకు పాల్పడే బ్యాచ్ లు తయారయ్యాయి. అలాంటి ఓ చీటింగ్ ముఠా తమిళనాడులో పట్టుబడింది. ఆన్ లైన్ లో డబ్బులు కొట్టేయడం కాదు ఏకంగా ఓ నకిలీ బ్యాంకునే ఏర్పాటుచేసి దర్జాగా మోసాలకు పాల్పడున్న ముఠా తమిళనాడులో పట్టుబడింది. ఒకటి రెండ్రోజులు కాదు ఏకంగా మూడు నెలలు ఈ నకిలీ బ్యాంకును నడిపారు కేటుగాళ్లు. ఇలా నకిలీ బ్యాంక్ పెట్టారంటే ఏదో చిన్నాచితక బ్యాంక్ అనుకునేరు... దేశంలోనే అతిపెద్ద బ్యాంకైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. అసలు బ్యాంకుకు ఏమాత్రం తీసిపోకుండా ఈ ఎస్బిఐ బ్రాంచ్ ను ఏర్పాటుచేసారు... బ్యాంకింగ్ సేవలను కూడా అచ్చం బ్యాంకులో మాదిరిగానే నిర్వహించారు. మూడు నెలలపాటు ఈ నకిలీ బ్యాంకును నడిపారంటే ఎంత పకడ్బందిగా నిర్వహించారో అర్థమవుతుంది. చాలామంది ఈ ఫేక్ ఎస్బిఐలో అకౌంట్స్ ఓపెన్ చేసారు... మరికొందరు ఆర్థిక లావాదేవీలు జరిపారు. నిత్యం ఖాతాదారులతో ఈ ఫేక్ బ్రాంచ్ బిజీబిజీగా ఉండేది. కానీ చివరకు ఇది ఫేక్ బ్యాంక్ అని తెలిసి లావాదేవీలు జరిపినవారు ఆశ్చర్యపోయారు. ఇంతకాలంగా కొనసాగినా దీన్ని ఎవరూ ఫేక్ బ్యాంక్ గా గుర్తించలేదంటే ఈ కేటుగాళ్లు ఎంత పకడ్బందీగా నిర్వహించారో అర్థమవుతుంది. తమిళనాడులో కడలూరు జిల్లా పన్రూటి ప్రాంతంలో కమల్ బాబు నివాసముండేవాడు. ఇతడి తల్లి స్టేట్ బ్యాంక్ ఇండియా బ్యాంకులో పనిచేసేది... రెండేళ్ల కింద ఆమె రిటైర్ అయ్యింది. అయితే తల్లి ఉద్యోగాన్ని తనకు ఇవ్వాలని ఎస్బిఐ ఉన్నతాధికారులను కోరాడు కమల్... అందుకు నిబంధనలు అంగీకరించకపోవడంతో జాబ్ రాలేదు.

ఇలా తనకు ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరిస్తా... మీరిచ్చేదేంటి నేనే సొంతంగా బ్యాంకు పెట్టుకుంటానని అనుకున్నాడు కమల్. చిన్నప్పటినుండి తల్లితో కలిసి బ్యాంకుకు వెళ్లడంవల్ల అతడికి అక్కడ జరిగే కార్యాకలాపాలన్నీ తెలుసు. కాబట్టి అతడికి బ్యాంక్ పేరిట మోసానికి తెరతీసాడు. ప్రింటింగ్ ప్రెస్ లో పనిచేసే ఓ స్నేహితుడిని తన నకిలీ బ్యాంక్ కుట్రలో భాగస్వామ్యం చేసాడు. అలాగే రబ్బర్ స్టాంపులు తయారుచేసే మరో స్నేహితుడిని కలుపుకున్నాడు. ఈ ఇద్దరితో కలిసి పన్రూటి ప్రాంతంలో నకిలీ ఎస్బిఐ బ్రాంచ్ ను ఓపెన్ చేసాడు, కంప్యూటర్లు, లాకర్లు, ఉద్యోగులు... ఇలా అసలైన బ్రాంచులకు ఏమాత్రం తీసిపోకుండా ఫేక్ బ్యాంక్ ను ఏర్పాటుచేసాడు కమల్ బాబు. అసలైన ఎస్బిఐ బ్యాంకులు ఎలా ఉంటాయో అలాగే ఈ ఫేక్ బ్యాంక్ బ్రాంచ్ ను ఏర్పాటుచేసాడు. తన స్నేహితుల సాయంతో ఫేక్ లెటర్ హెడ్స్, స్టాంపులు తయారుచేసుకున్నాడు. ఈ బ్రాంచ్ పేరిట ఓ వెబ్ సైట్ కూడా ఓపెన్ చేసాడు. ఇలా ఖాతాదారులను పూర్తిగా నమ్మించి దాదాపు మూడు నెలల పాటు ఆర్థిక లావాదేవీలు కూడా జరిపాడు కమల్ బాబు.

అసలు బ్యాంక్ మాదిరిగానే అన్ని ఏర్పాటు చేయడంతో ఖాతాదారులకు ఎలాంటి అనుమానం రాలేదు. ఎస్బిఐ ఉన్నతాధికారులుగానీ, స్థానిక పోలీసులు గానీ ఈ నకిలీ బ్యాంకును గుర్తించలేకపోయారు. కానీ ఓ కస్టమర్ కు కమల్ బాబుతో పాటు బ్యాంకులో పనిచేసేవారి తీరుపై అనుమానం వచ్చింది. దీంతో అతడు ఎస్బిఐ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ నకిలీ బ్యాంక్ వ్యవహారం బైటపడింది.

ఇంతకాలం తాము చూసింది, బ్యాంకింగ్ వ్యవహారాలు చేసింది ఓ నకిలీ బ్యాంకులో అని తెలిసి పన్రూటి ప్రజలు ఆశ్చర్యపోయారు. ఎస్బిఐ అధికారుల ఫిర్యాదుమేరకు పోలీసులు రంగంలోకి దిగారు. ఏకంగా ఓ నకిలీ బ్యాంకునే సృష్టించిన కమల్ బాబుతో పాటు అతడి స్నేహితులను అదుపులోకి తీసుకున్నారు. ఆర్థిక మోసాలకు సంబంధించిన కేసులు నమోదుచేసి కటకటాల్లోకి తోసారు. అయితే ఓ ఫేక్ బ్యాంక్ ను ఏర్పాటుచేసి ఏకంగా మూడు నెలలు నడిపాడంటే కమల్ బాబు ఎంత తెలివైనోడో అర్థం చేసుకోవచ్చు... దీన్ని ఇలా మోసాలకోసం కాకుండా నిజాయితీగా వ్యాపారంలోనో, ఇతర ఏదయినా పనిలోనో ఉపయోగించివుంటే బాగుపడేవాడు. ఎంత పకడ్బందీగా చేసినా తప్పుడుపనులు ఎప్పటికైనా బైటపడతాయని ఈ ఫేక్ ఎస్బిఐ బ్యాంక్ వ్యవహారంతో మరోసారి తేలింది. ప్రజలు కూడా ఆర్థిక లావాదేవీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి... ఒకటికి రెండుసార్లు నిర్దారించుకోవాలి. లేదంటే కమల్ బాబు లాంటి ఘరానా కేటుగాళ్ల చేతిలో మోసపోవాల్సి వస్తుందని పోలీసులు, ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# బిగ్ స్క్రీన్‌పై ఐపీఎల్.. బీసీసీఐతో పీవీఆర్ ఒప్పందం

మరికొద్ది గంటల్లో ఐపీఎల్-2025 ప్రారంభం కాబోతోంది. క్రికెట్ ప్రేమికులను రెండు నెలలకు పైగా ఉర్రూతలూగించేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో క్రికెట్ మజాను పెంచేందుకు ప్రముఖ సినిమా ఎగ్జిబిటర్ పీవీఆర్ ఐనాక్స్ ముందుకొచ్చింది. ఐపీఎల్ మ్యాచ్‌లను 30కు పైగా నగరాల్లోని తన సినిమా హాళ్లలో ప్రదర్శించేందుకు ఆసక్తి చూపుతోంది. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఒప్పందం కుదుర్చుకుంది శనివారం జరిగే ఐపీఎల్ ప్రారంభత్సోవ వేడుకతో ఐపీఎల్ ప్రసరాలు పీవీఆర్ ఐనాక్స్ సినిమాస్‌లో ప్రారంభమవుతాయి. వీకెండ్ మ్యాచ్‌లతో పాటు ప్లే-ఆఫ్స్, ఫైనల్‌ను పీవీఆర్ ఐనాక్స్‌లో వీక్షించవచ్చని పీవీఆర్ ఐనాక్స్ ఓ ప్రకటనలో తెలిపింది. డాల్బీ సౌండ్, హై క్వాలిటీ విజువల్స్,



చక్కటి సీటింగ్ సదుపాయాలు కలిగిన పీవీఆర్ సినిమాస్‌లో మ్యాచ్ చూస్తే నేరుగా స్టేడియంలో మ్యాచ్ చూసిన అనుభూతి కలుగుతుందని పేర్కొంది. గతేడాది కూడా పీవీఆర్ ఐనాక్స్ సినిమాస్‌లో ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారం జరిగింది.గతేడాది లభించిన ఆదరణతో ఈ ఏడాది కూడా ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రదర్శించాలని పీవీఆర్ ఐనాక్స్ యాజమాన్యం నిర్ణయిం చుకుంది. దక్షిణాదిన అన్ని రాష్ట్రాల మెట్రో నగరాలు, పట్టణా లతో పాటు టైర్-2, టైర్-3 సిటీల్లోనూ పీవీఆర్ సినిమాస్‌లో ఐపీఎ ల్ మ్యాచ్‌లను ప్రదర్శిస్తారు. అలాగే ఉత్తరాదిన మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ, రాజస్తాన్ మొదలైన రాష్ట్రాల నగరాలు, టైర్-2, టైర్-3 సిటీల్లో కూడా ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రదర్శిస్తారు.

# వర్షం వల్ల మ్యాచ్ రద్దయితే ఎవరికి నష్టం.. కోహ్లీ టీమ్ సేఫేనా

ఐపీఎల్ 2025 సీజన్ మరికొన్ని గంటల్లో షురూ అయిపోతుంది. టోర్నమెంట్ ఓపెనర్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు పోటీపడనున్నాయి. కోల్‌కతాలోని పాపులర్ ఈడెన్ గార్డెన్స్ స్టేడియం ఈ మ్యాచ్‌కు హోస్ట్‌గా ఉంది. అయితే గత కొన్ని రోజులుగా కోల్‌కతాలో వరుసగా వర్షాలు పడుతుండటం, ఇవాళ పొద్దున కూడా వానలు కురవడంతో మ్యాచ్ జరుగుతుందా.. లేదా.. అనే సందేహాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఒకవేళ ఆర్సీబీ-కేకేఆర్ మ్యాచ్ రద్దయితే.. రెండింట్లో ఏ జట్టుకు ఎక్కువ నష్టం.. కోహ్లీ టీమ్ సేఫేనా.. కాదా.. అనేది ఇప్పుడు చూద్దాం..అన్ని ఓవర్ల వరకు..ఒకవేళ ఇవాల్టి మ్యాచ్ రద్దయితే దీన్ని తిరిగి నిర్వహించే అవకాశం లేదు. ఎందుకంటే రిజర్వ్ డే లేదు. ఐపీఎల్‌లో లీగ్ మ్యాచులకు రిజర్వ్ డే ఉండదు. ప్లేఆఫ్స్‌లోని ఎలిమినేటర్, క్వాలిఫయర్స్‌తో పాటు ఫైనల్





మ్యాచ్‌కు మాత్రమే రిజర్వ్ డే ఉంటుంది. కాబట్టి ఒకవేళ వరుణుడి కారణంగా ఫస్ట్ మ్యాచ్ రద్దయితే ఆర్సీబీ-కేకేఆర్ రెండు జట్లకు చెరో పాయింట్ ఇస్తారు. వాన వల్ల మ్యాచ్ లేట్ అయినా.. మ్యాచ్ క్లోజ్ అవడానికి నిర్ణీత సమయం కంటే మరో గంట ఎక్స్‌ట్రా టైమ్ ఇస్తారు. రిజల్ట్ తేల్చేందుకు ఇరు టీమ్స్ కనీసం 5 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసే చాన్స్ ఉంటుంది.రిజల్ట్ రాకపోతే..ఐదు ఓవర్ల మ్యాచ్‌కు కటాఫ్ టైమ్ రాత్రి 10 గంటల 56 నిమిషాలు. అర్ధరాత్రి 12 గంటల 6 నిమిషాల వరకు మ్యాచ్ పూర్తవ్వాలి. ఒకవేళ వరుణుడి కారణంగా మ్యాచ్ మరీ లేట్ అయితే ఓవర్ల సంఖ్యను మరింత కుదించే అవకాశం ఉంటుంది. ఇంత చేసినా రిజల్ట్ రాకపోతే అప్పుడు మ్యాచ్ రద్దు చేసి రెండు జట్లకు చెరో చెరో పాయింట్ ఇస్తారు. కప్పు రేసులో ఒక్కో పాయింట్ ఎంతో కీలకం. కాబట్టి అటు ఆర్సీబీ, ఇటు కేకేఆర్ ఫ్యాన్స్ పూర్తి మ్యాచ్ జరగాలనే కోరుకుంటున్నారు. కాగా, ప్రస్తుతం ఈడెన్ గార్డెన్స్‌లోకి ఆడియెన్స్ రాక మొదలైపోయింది. ఇవాళ పొద్దున వరకు నల్లటి మేఘాలు దట్టంగా కమ్ముకోవడంతో మ్యాచ్ జరగదని అనుకున్నా.. ఒక్కసారిగా వెదర్ చేంజ్ అయిపోయింది. వాన పోయి ఎండ వచ్చేసింది.

# పాత ట్విట్టర్ పిట్ట ఎంత ధర పలికిందంటే

ప్రస్తుతం ఎక్స్ నడుస్తోన్న ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విటర్ 'పిట్ట' మనందరికీ తెలిసిందేకదా.. ఇప్పుడు సదరు పాత ట్విట్టర్ లోగో అయిన ఈ ఐకానిక్ బ్లూ బర్డ్ వేలం వేశారు. వేలంలో ఈ బుల్లి పిట్ట 35 వేల డాలర్లకు అమ్ముడుపోయింది. 'ఆర్ఆర్ ఆక్షన్' అనే సంస్థ నిర్వహించిన తాజా వేలంపాటలో ఈ ధర వచ్చింది. ఈ ఆక్షన్ లో ఈ నీలం పిట్ట లోగో దాదాపు రూ.30 లక్షలకు అమ్ముడైంది. అయితే వేలంలో దీనిని దక్కించుకున్న వ్యక్తి ఎవరనే వివరాలను ఆయన అభ్యర్థన మేరకు సదరు ఆక్షన్ సంస్థ తెలియపర్చలేదు. అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని ట్విట్టర్ హెడ్‌క్వార్టర్ బిల్డింగ్ గోడపై ఇంతకాలం దర్శనమిచ్చిన బ్లూ బర్డ్ లోగో పన్నెండు అడుగుల పొడవు, తొమ్మిది అడుగుల వెడల్పు, 254 కిలోల బరువు ఉండేది.ఇలా ఉండగా, ప్రముఖ కార్ల ఉత్పత్తి సంస్థ అయిన టెస్లా అధినేత, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు సీనియర్ అడ్వైజర్ అయిన ఎలాన్ మస్క్ ట్విట్టర్ ను 2022 అక్టోబర్ లో కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అందుకోసం ఆయన ఒక్కో స్టాక్‌కు 54.20 డాలర్ల చొప్పున మొత్తంగా 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. అప్పటి నుంచి ట్విట్టర్ లో ఎలాన్ మస్క్ అనేక మార్పులు తీసుకొచ్చారు. గతంలో ఉన్న బ్లూబర్డ్ లోగోను 'ఎక్స్'తో రీ బ్రాండ్ చేశారు. దాదాపు 75 శాతం మంది ఉద్యోగులను తొలగించడమేకాదు, కంటెంట్ విషయంలోనూ అనేక మార్పులు తీసుకొచ్చారు. ఇప్పుడు.. ఒకప్పటి ట్విటర్ పాత విలువైన జ్ఞాపకమైన ఐకానిక్ బ్లూబర్డ్ లోగోను అమ్మేశారు.



# ఫిజిక్స్ వాలా ద్వారా ఎందుకంత మొత్తాన్ని సేకరిస్తోంది..

ముంబై, మార్చి 22: భారతదేశంలోని అగ్రశ్రేణి ఎడ్యుటెక్ సంస్థ ఫిజిక్స్ వాలా దేశంలోని విద్యా సాంకేతిక సంస్థల్లో మొదటిదైన ఈ సంస్థ ఐపీవోకు వస్తోన్న సంగతి తెలిసిందే. ఆన్ లైన్ ద్వారా క్లాసులు నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా స్టూడెంట్స్, పేరెంట్స్ కు బాగా దగ్గరైంది. ఈ సంస్థ ఇప్పుడు రూ. 4 వేల 600 కోట్ల విలువైన ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడానికి ఉవ్విళ్లూరుతోంది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ కావడం ఈ కంపెనీకి ఒక పెద్ద అడుగైతే, ఇది స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన మొదటి భారతీయ విద్యా సాంకేతిక సంస్థ కావడం మరో విశేషం.ఐపీవో ద్వారా నిధులు సమకూర్చుకుని ఎడ్యుటెక్ రంగంలో అగ్రగామిగా ఉండాలని ఫిజిక్స్ వాలా అనుక ుంటోంది. ప్రతి వారం 9,500 గంటల విద్యా కంటెంట్ ని ఉత్పత్తి చేస్తూనే, భారతదేశంలోని 18,808 పిన్ కోడ్‌లలో విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అధునాతన సాంకేతికతతో పాటు, విద్యార్థులకు మరింత మేలైన ఫీలింగ్ కలిగేలా %ూ×% ఆధారిత టీచింగ్ ఫెసిలిటీస్ ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఐపీవో ద్వారా సేకరించే నిధులతో ప్రపంచవ్యాప్తంగా విస్తరించి మరిన్ని దేశాలలో తమ సేవలు అందించాలని యోచిస్తోంది. వివిధ పరీక్షలకు విద్యార్థుల్ని





సన్నద్ధం చేయడమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా మరిన్ని కోర్సులను అందించాలని కూడా యోచిస్తోంది.కాన్ఫిడెన్షియల్ ప్రీ ఫైలింగ్ ద్వారా ఐపీవోకి వస్తామని సెబీని కోరింది సంస్థ. దీంతో ప్రాస్పెక్టస్ వివరాలను పబ్లిక్‌కు వెల్లడించకుండా నిలువరించేందుకు కంపెనీకి వీలుంటుంది. ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ, సూపర్‌మార్ట్ కంపెనీ విశాల్ మెగా మార్ట్ తరహాలో ఐపీవోకు గోప్యతా దరఖాస్తు విధానాన్ని ఎంచుకుంది. ప్రక్రియను నిర్వహించడానికి ఫిజిక్స్ వాలా సంస్థ కోటక్ మహీంద్రా క్యాపిటల్, యాక్సిస్ బ్యాంక్, మోర్గాన్, ఇంకా గోల్డ్‌మన్ సాచ్స్ వంటి ప్రధాన పెట్టుబడి బ్యాంకులుభాగస్వామ్యం కుదుర్చుకుంది.

## ఈడెన్‌లో షారూక్ సందడి.. చెన్నైలో అనిరుధ్ సంగీత విందుకి ర్థమా



క్రికెట్ ప్రేక్షకులను ఉర్రూతలూగించడానికి ఐపీఎల్ 2025 సర్వసన్నద్ధమైంది. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో జరగబోయే తాజా సీజన్ తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడబోతున్నాయి. ఆ మ్యాచ్ కంటే ముందు ఐపీఎల్ 2025 ప్రారంభోత్సవ వేడుకలు అట్టహాసంగా జరగబోతున్నాయి. ప్రముఖ సింగర్లు శ్రేయా ఘోషల్ అర్జిత్ సింగ్, కరణ్ ఔజ్లా ప్రదర్శన ఇవ్వబోతున్నారు.అలాగే బాలీవుడ్ బాద్షా షారూక్ ఖాన్ ఇప్పటికే స్టేడియంకు చేరుకుని సందడి ప్రారంభించాడు. స్టేడియంలో కలియతిరుగుతూ అభిమానులను ఉత్సాహపరిచాడు. జట్టు సభ్యులతో మాట్లాడాడు. సంతోషంగా, ఆరోగ్యంగా ఉండండి అని సూచించాడు. అలాగే విదేశాల నుంచి వచ్చిన ఆటగాళ్లకు స్వాగతం పలికాడు. కొత్త కెప్టెన్ అయిన అజింక్య రహానేకు శుభాకాంక్షలు తెలియజేశాడు. అందరూ బాగా ఆడాలని ఆకాంక్షించాడు. ఇక, బాలీవుడ్ హాట్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఈడెన్ గార్డెన్స్ (%జు౬వఅ ‡ుతీ౬వఅం%)లో తన డ్యాన్స్ ప్రదర్శనతో అదరగొట్టబోతోంది. ఈ వేడుకల కోసం ఇప్పటికే శ్రేయా ఘోషల్, దిశా పటానీ కోల్‌కతా చేరుకున్నారు. వీరికి బెంగాల్ అభిమానులు ఘన స్వాగతం పలికారు.ఆదివారం చెన్నైలోని చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగబోతోంది. రాత్రి 7:30 గంటలకు చెన్నైలో ఈ మ్యాచ్ ప్రారంభం కాబోతోంది. అంతకంటే ముందు సెన్సెషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ ప్రదర్శన చెన్నై అభిమానులను అలరించబోతోంది. ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు చిదంబరం స్టేడియంలో అనిరుధ్ ప్రదర్శన ఉంటుంది.

## కోల్‌కతా చేరుకున్న శ్రేయా ఘోషల్ దిశా పటానీ.. ఐపీఎల్ వేడుకల షురూ

అతి పెద్ద క్రికెట్ సమరం అయిన ఐపీఎల్ 2025 మరికొద్ది గంటల్లో ప్రారంభం కాబోతోంది. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో జరగ బోయే తాజా సీజన్ తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడబోతున్నాయి. ఆ మ్యాచ్ కంటే ముందు ఐపీఎల్ 2025 ప్రారంభోత్సవ వేడుకలు అట్టహాసంగా జరగబోతున్నాయి. ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ తన గాత్రంతో అభిమానులను అలరించబోతోంది. శ్రేయాతో పాటు ప్రముఖ సింగర్లు అర్జిత్ సింగ్, కరణ్ ఔజ్లా కూడా గళం కలపనున్నారు.ఇక, బాలీవుడ్ హాట్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఈడెన్ గార్డెన్స్‌లో తన డ్యాన్స్ ప్రదర్శనతో అదరగొట్టబోతోంది. ఈ వేడుకల కోసం ఇప్పటికే శ్రేయా ఘోషల్, దిశా పటానీ కోల్‌కతా చేరుకున్నారు. వీరికి బెంగాల్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. వీరి పెర్ఫార్మెన్స్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ వేడులకు కాస్త తక్కువ సమయం మాత్రమే కేటాయించడం కొంత నిరాశ కలిగించే విషయమే. మ్యాచ్‌కు ముందు 35 నిమిషాల పాటు మాత్రమే ఈ ప్రదర్శన జరగబోతోంది. వీరి ప్రదర్శన అనంతరం మ్యాచ్ ప్రారంభమవుతుంది.ఈ మ్యాచ్‌కు సంబంధించి బెంగాల్ క్రికెట్ అసోషియేషన్ గొప్పగా ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లన్నీ అమ్ముడుపోయాయి. ఈ వేడుకలను, మ్యాచ్‌ను చూసేందుకు 60 వేల మందికి పైగా ప్రేక్షకులు స్టేడియంకు రాబోతున్నారు. కొన్ని కోట్ల మంది అభిమానులు టీవీల ముందు కూర్చుని ఆరంభ వేడుకలను, మ్యాచ్‌ను వీక్షించబోతున్నారు. స్టార్ స్పోర్ట్స్ ఛానెళ్లలోనూ, జియో హాట్‌స్టార్‌లోనూ ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రసారం కాబోతున్నాయి.



## ఐపీఎల్ ప్రారంభానికి ముందు కీలక అప్‌డేట్..ఆయన పేరు తొలగింపు

ఐపీఎల్ 2025లో మ్యాచ్ ప్రారంభానికి ముందు అభిమానులకు షాకింగ్ న్యూస్ వచ్చేసింది. లెజెండరీ ఫాస్ట్ బౌలర్ ఇర్ఫాన్ పఠాన్ కామెంట్రీ ప్యానెల్ నుంచి రెండేళ్లు నిషేధించబడినట్లు తెలుస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ కోసం కామెంట్రీ లిస్ట్ విడుదలైన క్రమంలో అందులో ఇర్ఫాన్ పఠాన్ పేరు లేదు. హిందీ కామెంట్రీ ప్యానెల్లో ప్రతిసారీ ఉండే పేర్లన్నీ ఉన్నాయి. కానీ ఇర్ఫాన్ పేరు మాత్రం ఈసారి కనిపించలేదు. అయితే పఠాన్ కొంతమంది భారత ఆటగాళ్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు ఇర్ఫాన్‌ను బహిష్కరించారని తెలిసింది.ఇర్ఫాన్ పఠాన్ ఔట్‌చాలా మంది ఆటగాళ్ళను ఇర్ఫాన్ ఉద్దేశపూర్వకంగా వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. దీంతో పఠాన్‌ను బ్లాక్ చేశారని ఆయా వర్గాలు అంటున్నాయి. గత 2 సంవత్సరాలుగా ఇర్ఫాన్ పఠాన్ కొంతమంది ఆటగాళ్లపై వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఇది తెలిసిన ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలగించబడిన మొదటి క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ మాత్రమే కాదు. గతంలో భారత క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్, క్రికెట్ నిపుణుడు హర్ష భోగ్లే కూడా ఉన్నారు. 2020లో భారత్ %జం% దక్షిణాఫ్రికా సిరీస్‌కు ముందు మంజ్రేకర్‌ను బీసీసీఐ కామెంట్రీ బృందం నుంచి తొలగించింది. 2019లో సౌరవ్ గంగూలీపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసినందుకు హర్ష భోగ్లే కూడా శిక్షను ఎదుర్కొవలసి వచ్చింది.
ఇర్ఫాన్ పఠాన్ యూట్యూబ్ ఛానల్ ప్రారంభం 2025 వ్యాఖ్యాత బృందం నుంచి తొలగించబడిన తర్వాత, ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియా ద్వారా కొత్త యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించారు. అతను తన షోకు 'సిద్ధి బాత్ విత్ ఇర్ఫాన్ పఠాన్' అని పేరు పెట్టాడు. అభిమానులు తనకు వీలైనంత మద్దతు ఇవ్వాలని కూడా ఆయన అభ్యర్థించారు. మరి పఠాన్ తన ఛానెల్ ద్వారా అలాగే కామెంట్లు కొనసాగిస్తాడా లేదా అనేది చూడాలి మరి. ఈ విషయాన్ని అభిమానులు ఎలా తీసుకుంటానేది తెలియాలంటే మాత్రం మరికొన్ని రోజులు ఆగాల్సిందే.



## రోహిత్ గ్లౌవ్స్‌పై ఇంగ్లీష్ లెటర్స్.. కొత్త సెంటిమెంట్‌తో మంటలే

క్రికెటర్లకు ఒక్కొక్కరికి ఒక్కో సెంటిమెంట్ ఉంటుంది. మ్యాచుల్లో రాణించాలనే ఉద్దేశంతో తమ నమ్మకాలను ఫాలో అవుతుంటారు స్టార్లు. కిట్ బ్యాగ్స్‌లో దేవుడి ఫొటోలు పెట్టుకోవడం, జేబులో రుమాలు ఉంచుకోవడం, శరీరంపై ఇష్టదైవం లేదా ఫేవరెట్ కొటేషన్స్ టాటూలుగా వేయించుకోవడం లాంటివి చేస్తుంటారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఓ కొత్త సెంటిమెంట్ ఫాలో అవుతున్నాడు. అతడి గ్లౌవ్స్‌పై కొన్ని ఇంగ్లీష్ లెటర్స్‌ను డిజైన్ చేయించుకున్నాడు. మరి.. ఐపీఎల్‌కు ముందు హిట్‌మ్యాన్ ఫాలో అవుతున్న నయా సెంటిమెంట్ ఏంటి.. ఆ అక్షరాలను అతడు ఎందుకు డిజైన్ చేయించాడు.. అనేది ఇప్పుడు చూద్దాం..అర్థం ఇదే..ఐపీఎల్ వేళ ముంబై ఇండియన్స్ క్యాంప్‌లో రీసెంట్‌గా జాయిన్ అయ్యాడు రోహిత్. బ్యాట్ పట్టి జోరుగా సాధన చేస్తూ కనిపించాడు. ఈ టైమ్‌లో అతడి గ్లౌవ్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. ఎందుకంటే దానిపై ఎస్ఏఆర్ అని ఆంగ్లంలో రాసి ఉండటమే. దీన్ని చూసిన అభిమానులు అర్థం ఏమై ఉంటుందా అని ఆలోచనల్లో పడ్డారు. అయితే ఈ వర్డ్స్‌కు మీనింగ్ తన ఫ్యామిలీనే అని ఫ్యాన్స్ అంటున్నారు. రోహిత్-రితికా సజ్దే దంపతుల కుమార్తె పేరు సమైరా. ఆమె పేరులోని తొలి అక్షరమైన ఎస్‌ను ముందు పెట్టాడని అభిమానులు చెబుతున్నారు. కొడుకు అర్జున్ పేరులోని ఫస్ట్ లెటర్ ఏ.. అంటున్నారు.



సోమవారం,
24 మార్చి 2025

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## కియారా ఆడ్వాణీ కిర్రాక్



తెలుగు చిత్రాలు 'భరత్ అనే నేను, వినయ విధేయ రామా, గేమ్ చేంజర్' చూసిన వారెవరికైనా అందులో నాయికగా మురిపించిన కియారా ఆద్వాణఅందం గుర్తుకు రాకమానదు. నార్త్ లో అయితే అమ్మడిని అందం చూసి అందరూ 'జూనియర్ హేమమాలిని' అంటున్నారు. అంటే నవతరం 'డ్రీమ్ గర్ల్' అన్నమాట. ఆమె నటించిన సౌత్ మూవీస్ అన్నీ తెలుగులోనే రూపొందాయి. తొలిసారి కన్నడలో హీరో యశ్ కలసి నటిస్తోంది కియారా. ఆ చిత్రాన్ని మళయాళ నటి దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్నారు. సినిమా పేరు 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రౌన్ అప్స్' నటిస్తున్నారు.

# కోలీవుడ్ బ్యూటీతో డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల డేటింగ్



ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల.. తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కొత్త బంగారు లోకం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలతో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న ఈ డైరెక్టర్.. బ్రహ్మోత్సవం మూవీతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు. చివరగా ఆయన తెరకెక్కించిన 'పెదకాపు' సినిమా ప్రేక్షకులను ఆశించిన మేర అలరించలేకపోయింది. ప్రస్తుతం మరో చిత్రం తెరకెక్కించే పనిలో బిజీగా ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు వివాదాలకు దూరంగా ఉండే శ్రీకాంత్ అడ్డాల గురించి ఓ వార్త.. సినీవర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తన సతీమణితో విబేదాలు రావడంతో ఆయన కోలీవుడ్ హీరోయిన్‌తో కొంత కాలంగా కలిసి జీవిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. దీంతో ఎవరా హీరోయిన్.. ఆ స్టోరీ ఏంటి అని హాట్ డిస్కషన్ నడుస్తోంది. అయితే ఆమె ఎవరో కాదు ప్రముఖ తమిళ నటి బ్రిగిడా సాగాగా చెబుతున్నారు. బ్రిగిడా సాగా తెలుగులో నటించినవి తక్కువ సినిమాలే అయిన తెలుగులో మంచి గుర్తింపు సంపాదించుకుంది. సింధూరం, పెదకాపు చిత్రాలతో ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. పెదకాపు చిత్రానికి శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహించగా.. ఈ సమయంలోనే వారిద్దరి మధ్య స్నేహం ఏర్పడిందని అంటున్నారు. దాంతో అప్పటి నుంచి వారి మధ్య రిలేషన్ నడుస్తోందని.. ఇప్పటికే చెన్నైలో బ్రిగిడా సాగాతో శ్రీకాంత్ కలిసే ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఈ కారణంగానే తన భార్యతో శ్రీకాంత్ అడ్డాలకు గొడవలు జరుగుతున్నాయని టాక్ నడుస్తోంది. అయితే బ్రిగిడా సాగాను తమిళ చిత్ర పరిశ్రమకు పరిచయం చేసిన వ్యక్తి.. నటుడు, దర్శకుడు పార్థిబన్. కేవలం నటుడుగానే కాకుండా దాదాపు 16 సినిమాలకు దర్శకుడిగా.. 14 సినిమాలకు నిర్మాతగా వ్యవహరించారు. వందకు పైగా సినిమాల్లో యాక్టర్‌గా మెప్పించాడు. యుగానికి ఒక్కడు సినిమాలో రాజుగా ఆయన నటనను ఎవరూ మర్చిపోలేరు. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయనను బ్రిగిడా – శ్రీకాంత్ అడ్డాల రిలేషన్ గురించి ప్రశ్నించగా ఓపెన్ అయ్యారు. బ్రిగిడాను చిత్రపరిశ్రమకు తానే పరిచయం చేశానని.. అందుకే ఈ ప్రశ్నను చాలామంది తనను అడిగారని చెప్పుకొచ్చారు. కానీ వారిద్దరి మధ్య ఎలాంటి రిలేషన్ ఉందో తనకు తెలియదని.. బ్రిగిడా మాత్రం మంచి నటి అని చెప్పారు. ఇలాంటి గాసిప్స్ లను ఆమె పెద్దగా పట్టించుకోదని.. రిలేషన్స్ పెట్టుకుని తన కెరీర్‌ను నాశనం చేసుకోదని స్పష్టం చేశారు. వారిద్దరి మధ్య రిలేషన్ కేవలం రూమర్ మాత్రమేనని ఇచ్చారు.



## ఇళయరాజాకు సూర్య తండ్రి బంగారుకానుక

ఈ మధ్యే లండన్ లో సింఫనీ వినిపించి విజయవంతంగా తిరిగి వచ్చారు ఇళయరాజా ఆయన తొలి చిత్ర కథానాయకుడు శివకుమార్ ఈ సందర్భంగా ఇళయరాజాకు ఓ బంగా రుగొలుసు కానుకగా ఇచ్చారు. శివకుమార్ అంటే మనవాళ్ళకు అంతగా తెలియదేమో. తమిళనాట స్టార్స్ గా సాగుతున్న సూర్య కార్తి తండ్రి శివకుమార్. ఇళయరాజా స్వరకల్పనలో రూపొందిన తొలి చిత్రం 'అణ్ణక్కిళి' 1976 మార్చి 14న ఈ చిత్రం విడుదలయింది. ఈ చిత్రంలో శివకుమార్ హీరోగా నటించారు. సుజాత నాయికగా కనిపించారు. ఇందులోని ఇళయరాజా ఆకట్టుకున్నాయి.

# తగ్గేదే లే అంటున్న అల్లు అర్జున్..
## నెక్స్ట్ మూవీకి ఏకంగా 175 కోట్లు



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. పుష్ప 2 అయితే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. దీంతో ఇండియాలోనే హయ్యెస్ట్ గ్రాస్ వసూలు చేసిన చిత్రంగా రెండో స్థానాన్ని దక్కించుకుంది. దీంతో గ్లోబల్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకున్నారు అల్లు అర్జున్. ఈ క్రమంలోనే తన నెక్స్ట్ ప్రాజెక్టులపై చిత్ర పరిశ్రమలో భారీ అంచనాలు నెలకున్నాయి. అయితే తన తర్వాత చిత్రం త్రివిక్రమ్ తో చేయాల్సి ఉండగా.. అది కాస్త లేట్ అవుతుందని అందుకే ఈ లోపు తమిళ్ డైరెక్టర్ అట్లీతో మూవీకి అల్లు అర్జున్ రెడీ అయినట్టు సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ దుబాయ్ లో ఉండగా.. అట్లీ కూడా అక్కడే ఉన్నారని ఇద్దరి మధ్య స్టోరీ డిస్కషన్స్ నడుస్తున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ సినిమా కథను పక్కాగా సిద్ధం చేసేందుకు ఇరువురూ తీవ్రంగా కృషి చేస్తున్నారని అంటున్నారు. అట్లీ తన మార్క్ స్టైల్‌లో హై-ఎనర్జీ యాక్షన్, ఎమోషనల్ డ్రామాతో ఈ కథను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ అల్లు అర్జున్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ఓ వార్త హాట్ టాపిక్ గా మారింది. ఈ సినిమా కోసం అల్లు అర్జున్ ఏకంగా 175 కోట్లు మూవీకి రెమ్యూనరేషన్ తీసుకుంట న్నారని సినీ వర్గాల్లో చర్చ నడుస్తో ంది. దీంతోపాటు లాభాల్లో 15% వాటా ఇచ్చేలా 'సన్ పిక్చర్'తో ఆయన ఒప్పందం కుదుర్చుకున్నట్లు భావి స్తున్నారు. అయితే దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉండగా.. అక్టోబర్ నుంచి మూవీ షూటింగ్ ప్రారంభించేందుకు మేకర్స్ సిద్ధఎ ౖనట్లు అంటున్నారు. అల్లు అర్జున్ ఈ సినిమాలో డ్యూయల్ రోల్ లో నటించనబోతున్నారని అనుకుంటున్నారు. అంతే కాకుండా ఒక పాత్ర పూర్తిగా నెగిటివ్ షేడ్స్‌తో ఉంటుందని తెలుస్తోంది.

## పట్టించుకోవడం లేదంటున్న పూజా బేబీ...



టాలీవుడ్ బుట్టబొమ్మగా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ ను సంపాదించుకున్న పూజా హెగ్డే ప్రస్తుతం భాషా భేదం లేకుండా అగ్రహీరోలతో సినిమాలు చేస్తోంది. కేవలం తెలుగులోనే కాకుండా కోలీవుడ్ బాలీవుడ్ వరుస ఛాన్స్ లు అందుకుంటూ స్టార్ ఇమేజ్ ను మరింత పెంచుకుంటుందీ దస్కీ బ్యూటీ. అయితే ఈ మధ్య సినిమా ఛాన్స్ లతో పాటు షాకింగ్ కామెంట్స్ తో సెన్సేషన్ గా మారుతోంది. తాజాగా జిగేల్ రాణి చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. పూజా హెగ్డే కెరీర్ క్లోజ్ అనుకుంటున్న టైంలో స్టార్ హీరోలతో పాటు టైర్ 2 హీరోలతో ఛాన్స్ లు కొట్టేసింది. అయితే తాజాగా నీలాంబరి చేసిన కామెంట్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ గా మారాయి. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బ్యూటీ పలు ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకుంది. స్టార్ హీరోయిన్ అయినప్పటికి తాను కూడా వివక్షతను ఎదుర్కొన్నట్లు సంచలన వ్యాఖ్యలు చేసింది. కో-స్టార్స్ వల్ల ఇబ్బందులు పడ్డారా? అని అడిగిన క్వశ్చన్ కు బ్యూటీ చేసిన షాకింగ్ కామెంట్స్ వైరల్ గా మారాయి. పైగా హీరో హీరోయిన్లకు చూపించే తేడా గురించి చెప్పేసింది. ఇండస్ట్రీలో హీరోయిన్ల పై ఓ రకమైన చిన్న చూపు ఉంటుందని, కనీసం పోస్టర్లలో కూడా వారి పేర్లు వేయరని చెప్పుకొచ్చింది. ఇక షూటింగ్ సెట్ లో హీరోలకు కారవాన్ పక్కనే ఇస్తారు.

## కారవాన్‌లో దుస్తులు మార్చుకుంటుంటే..



'అర్జున్ రెడ్డి' ఫేం షాలినీ పాండే తాజాగా 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌తో అలరించారు. షబానా అజ్మీ, జ్యోతిక కీలక పాత్రల్లో నటించిన సిరీస్ ఇది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సిరీస్ చిత్రీకరణ సందర్భంగా షబానా అజ్మీ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని ఆమె చెప్పారు. అలాగే తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఓ దక్షిణాది దర్శకుడి వల్ల ఇబ్బంది పడినట్లు చెప్పుకొచ్చింది. "జబల్‌పూర్‌కు చెందిన నేను.. సినిమాల్లో రాణించాలనే ఆశతో కుటుంబాన్ని వదిలేసి వచ్చాను. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఫేస్‌బుక్‌లో నా ఫొటోలు చూసి 'అర్జున్ రెడ్డి'లో అవకాశం ఇచ్చారు. ఆయన టీమ్ నుంచి నాకు ఫోన్ వచ్చినప్పుడు నిజమేనా? కాదా? అని కూడా ఆలోచించలేదు. ఫొటోలు అచి?గారు పంపించేశాను. అలా, 'అర్జున్ రెడ్డి 'తో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నా. ఈ జర్నీలో తోటి నటీనటులు, దర్శక-నిర్మాతలు నాకెంతో సపోర్ట్‌గా నిలిచారు. ఆయా సినిమాలకు సంబంధించి నా అభిప్రాయాలను చాలా గౌరవించారు. అయితే, ఈ ప్రయాణంలో నేనూ సవాళ్లు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. కెరీర్ ఆరంభంలో దక్షిణాదిలో ఓ సినిమా చేస్తున్నప్పుడు.. ఆ దర్శకుడి ప్రవర్తన వల్ల ఇబ్బంది పడ్డా. కారవాన్‌లో నేను దుస్తులు మార్చుకుంటున్న సమయంలో నా అనుమతి లేకుండానే దర్శకుడు డోర్ తీశాడు. నాకెంతో కోపం వచ్చింది. వెంటనే ఆయనపై కేకలు వేశా. దాంతో ఆయన అక్కడ నుంచి వెళ్లిపోయాడు. చుట్టూ ఉన్న వాళ్లు అలా ఆగ్రహం వ్యక్తం చేయడం కరెక్ట్ కాదన్నారు. నాకు మాత్రం తప్పుగా అనిపించలేదు.

## పృథ్వీరాజ్ తెరపై అద్భుతం చేశారు.. అదేంటో చూస్తారు..



మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్9 పృథ్వీరాజ్ సుకుమారన్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం ఎంపురాన్' ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మార్చి 27న మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో శనివారం హైదరాబాద్లో ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఎంపురాన్ బ్లాక్ బస్టర్ అయితే: మోహన్‌లాల్'మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న దిల్ రాజు గారికి థాంక్స్. 47 ఏళ్లుగా ఈ సినీ ఇండస్ట్రీలో నా ప్రయాణంలో తెలుగు చిత్ర సీమతో ఎంతో అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు గారితో నటించే అదృష్టం నాకు కలిగింది. తెలుగు ప్రేక్షకులు చూపించే ప్రేమ ఇంకెక్కడా దొరకదు. ఇండియాలోనే టాలీవుడ్ ది బెస్ట్ ఇండస్ట్రీగా ఉంది. కేరళలో మేం అన్ని భాషల చిత్రాలను చూస్తాం. ఇప్పుడు మా సినిమాల్ని వాళ్లు చూస్తున్నారు.

## తగ్గేదే లే అంటున్నాడుగా...

దర్శక ధీరుడు రాజమౌళి ఎరినాలోకి వెళితే... ఆయన రూల్సే ఫాలో కావాలి. జక్కన్నతో సినిమా అంటే ఆయన చెప్పిన నిబంధనలే ఆచరించాలి. 'ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను' అని మహేశ్ బాబు'పోకిరి'లో చెప్పిన డైలాగ్ నిజానికి రాజమౌళికి వర్తిస్తుందని ఆయనతో సినిమాలు చేసిన ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ చెబుతుంటారు. ఒక్కసారి ఒక మాట చెప్పాడంటే... అదే ఆయన టీమ్ కు శాసనం అని కూడా అనుకుంటూ ఉంటారు. అలాంటి రాజమౌళి శాసనాన్ని ఇప్పుడు మహేశ్ బాబు ధిక్కరించాడనే వార్తలు ఫిల్మ్ నగర్ లో చక్కర్లు కొడుతున్నాయి. మహేశ్ బాబు తన కూతురు సితాం కలిసి ట్రెండ్స్ కు చేసిన వాణిజ్య ప్రకటన బయటకు వచ్చిన దగ్గర నుండి ఈ రూమర్స్ కు రెక్కలు వచ్చేశాయి. నిజానికి రాజమౌళి తాను ఏ హీరోతో సినిమా చేసినా... చాలా ఆంక్షలు పెడతాడని చెప్పుకుంటారు. బయట ఎక్కువగా ఎక్స్ పోజ్ కాకూడదని, ఎక్కువగా ఫోటో షూట్స్ చేయకూడదని, వాణిజ్య ప్రకటనలకు దూరంగా ఉండదలని చెబుతాడట. అలా చేస్తే మూవీ గెటప్ రివీల్ అయిపోతుందని భావిస్తాడట. మహేశ్ బాబు కూడా ఆ మధ్య పబ్లిక్ లో కనిపించకపోయే సరికీ చాలామంది రాజమౌళి రూల్స్ బుక్ ను మహేశ్ ఫాలో అయ్యి పబ్లిక్ అప్పీయరెన్స్ తగ్గించేశాడని భావించారు. పైగా ఎప్పుడూ లేని విధంగా మహేశ్ బాబు భారీగా గడ్డం పెంచేసరికీ ఈ కొత్త లుక్ లో అతను ఎలా ఉంటాడో చూడాలని అప్పట్లో అభిమానులు తహతహలాడిపోయారు. కానీ మహేశ్ బాబు ముఖం కనిపించకుండా క్యాప్ మెరుపులా మెరిసి మాయమైపోయే వాడు.




## మళ్లీ బాంబ్ పేల్చిన వేణు స్వామి.. ప్రభాస్, సమంత, విజయ్ చనిపోతారని కామెంట్స్



ప్రముఖ జ్యోతిష్కుడు వేణుస్వామి తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితులే. నా రూటే సపరేటు అనేలా ఎప్పుడూ ఏదో ఒక బాంబ్ పేలుస్తూనే ఉంటారు ఈయన. సమంత– నాగ చైతన్య విడిపోతారని వారి ఎంగేజ్ మెంట్ అయిన తరువాత చెప్పడం.. అ విధంగానే వారు విడిపోవడంతో ఆయన బాగా ఫేమస్ అయ్యారు. అప్పటి నుంచి సెలబ్రిటీల జాతకాలను, రాజకీయాల గురించి సైతం కామెంట్స్ చేశారు. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఓడిపోతారని.. జగన్ కి మహర్దశ పడుతుందని అన్నారు. కానీ అది రివర్స్ అయ్యింది. అలానే ప్రభాస్ కి ఇప్పట్లో హిట్ రాదని చెప్పి అబాసుపాలయ్యారు. గత ఎన్నికల విషయంలో సైతం కూటమి ఓడిపోతుందని చెప్పడంతో.. గెలిచిన తర్వాత కూటమి కార్యకర్తలు ఆయనను గట్టిగా ట్రోల్ చేస్తున్నారు. అంతే కాకుండా నాగ చైతన్య, శోభిత పెళ్లి చేసుకుంటే విడిపోతారు అంటూ వ్యాఖ్యానించారు. అయితే రీసెంట్ టైమ్స్ లో సోషల్ మీడియా వేదికగా ఆయనపై గట్టిగానే కౌంటర్లు పడుతున్నాయి. అయితే ఇప్పుడు ఏకంగా వేణు స్వామికి సంబంధించిన ఒక సంచలన ఆడియో లీకై అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. జ్యోతిష్య శాస్త్రం ఆధారంగా ముగ్గురు స్టార్స్ చనిపోతారని చెప్పి హాట్ బాంబు పేల్చారు. ఒక హీరోయిన్, ఒక హీరో ఆత్మహత్య చేసుకునే రోజు దగ్గర్లోనే ఉందని చెప్పడంతో ఈ విషయం కాస్త సంచలనంగా మారింది. సమంత, విజయ్ దేవరకొండ, ప్రభాస్ లలో ఎవరో ఒకరు సూసైడ్ చేసుకుంటారని, తన లెక్క ప్రకారం విజయ్ దేవరకొండ సూసైడ్ చేసుకుంటారని, ఈ విషయాలు మునుమందు తెలుస్తాయని, ఇంకా మీడియాకు తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు అంటూ కూడా ఆయన తెలిపారు. దీనికి తోడు ప్రభాస్ గురించి కూడా మాట్లాడుతూ.. ప్రభాస్ కు శరీరమంతా గాయాలే ఉన్నాయి .కానీ ఈ విషయాన్ని ఎవరికీ చెప్పడం లేదు. ఇటు 'రాజాసాబ్' చిత్రం కూడా అందుకే పోస్ట్ పోన్ చేసుకుంటూ వెళ్తున్నారని, ఇవన్నీ ముందు జరగబోతున్నాయి. అన్ని అయిన తర్వాతే మాట్లాడుకుందాం అంటూ ఆయన చెప్పిన ఆడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. దీంతో ప్రస్తుతం వేణుస్వామి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.

## చిన్నప్పుడు లైంగిక వేధింపులు ఎదుర్కొన్నా అంటూ బోరున ఏడ్చేసిన స్టార్ హీరోయిన్..



తమిళ స్టార్ హీరో శరత్ కుమార్ కూతురుగా చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది హీరోయిన్ వరలక్ష్మి శరత్ కుమార్. తనదైన నటనతో తమిళ్ లోనే కాకుండా తెలుగులోనూ అభిమానులను సంపాదించుకుంది ఈ భామ. తెలుగులో రవితేజ నటించిన క్రాక్, తేజ సజ్జా హనుమాన్, బాలయ్య వీర సింహారెడ్డి సినిమాల్లో నటించి ప్రేక్షకులకు మరింత చేరువైంది. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తున్న ఈ భామ.. రీసెంట్ గానే తన బాయ్ ఫరెండద ని పెళ్లి చేసుకొని వైవాహిక జీవితం లోకి అడుగుపెట్టింది. ఇక అటు సినిమాలతో పాటు బుల్లితెరపై కూడా పలు కార్యక్రమాల్లో అప్పుడప్పుడు తళుక్కున మెరుస్తోంది. రీసెంట్ గా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఈమె లైవ్ లోనే అందరి ముందు కన్నీళ్లు పెట్టుకుంది. ఓ డాన్సర్ తన జీవితంలో ఎదుర్కొన్న లైంగిక వేధింపులు గురించి వాపోయింది. ఈ క్రమంలోనే ఆమె ఒక్కసారిగా కంటతడి పెట్టుకుంది. ఈ క్రమంలోనే వరలక్ష్మి శరత్ కుమార్ సైతం డాన్సర్ జీవితంలో ఎలాగైతే జరిగిందో.. తన జీవితంలో కూడా అలానే జరిగింది అంటూ షాక్ ఇచ్చింది. నేను చిన్నతనంలోనే లైంగిక వేధింపుల బారిన పడ్డాను. నీది నాదీ ఒకటే కథ అంటూ వరలక్ష్మి కన్నీళ్లు పెట్టుకుంది. సదరు డాన్సర్ ని చూస్తుంటే తన జీవితమే మళ్ళీ గుర్తొచ్చేసింది అని.. చిన్నప్పుడు అలాంటి బాధలను ఎదుర్కొన్నానని చెబుతూ వరలక్ష్మి శరత్ కుమార్ ఎమోషనల్ అయ్యింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో సైతం వైరల్‌గా

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656